

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 12 మార్చి 2026 16 పేజీలు


# కో-ఆపన్ష్ పదవులకు ఆశావహుల ప్రయత్నాలు

- కోఆప్షన్ సభ్యుల పదవుల కోసం కాంగ్రెస్ నేతలు, సంఘాల ప్రతినిధుల ప్రయత్నాలు
- మైనారిటీలు, మహిళలు, సీనియర్ సిటిజెన్స్‌కు ప్రాధాన్యం...
- ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నేతలను కలుస్తూ అవకాశం కోసం ఆశావహుల పరితపన
- ఒక్కో పదవికి పలువురు పోటీ... అవసరమైతే కౌన్సిలర్ల ఓటింగ్ ద్వారా ఎంపిక అవకాశం





సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలు ఉండగా పలువురు కాంగ్రెస్ నేతలతో పాటు వివిధ కుల, మైనారిటీ సంఘాల, కాంగ్రెస్ సేవాదల్, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులు మున్సిప ల్ కోఅప్షన్ పదవుల కోసం ప్రయత్నిస్తున్నారు. ఐదు మున్సిపాలిటీలకు గాను రాయికల్ మినహా నాలుగు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ పాగా వేసింది. రాయికల్ మున్సిపల్ పీఠంను బిఆర్ఎస్. దక్కించుకుంది.మున్సిపల్ చట్టం ప్రకారం మైనారిటీలు, మహిళలు, సామాజిక ఆర్థిక విద్యావేత్తలకు, సీనియర్ సిటిజెన్లకు ప్రాధాన్యతనివ్వాలి. 2లో

## డంపింగ్ యార్డును తరలించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టుతుంది

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న డంపింగ్ యార్డును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డు వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలు డంపింగ్ యార్డు కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల చొప్పదండి (మిగతా 2లో)



## జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

- ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం
- రెండు దశల్లో జనగణన - కలెక్టర్ గరిమ అగ్రవాల్

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో



## మానవ సం"బంధాలు".. మంట కలిసిన వేళ.....

- సమాజంలో (మర్చిపోతున్న" మాయం" మవుతున్న" మానవత్వం"...
- "కన్న తల్లి"ని "హత్య"చేసిన "కసాయి" కొడుకు...
- "కట్టుకున్నభర్త"నే "ఖతం" చేసిన భార్య..
- ఇన్సూరెన్స్ డబ్బుల కోసం " అన్నని "హత్య"చేసిన "తమ్ముడు"..
- డబ్బులు బంగారం జల్సాల కోసం"మాయం'మవుతున్న "మానవత్వం"..



సూర్య రామడుగు 8లో

# హత్య చేసి కాలువలో పడేశారా..?

## - బనక చందు మృతిపై వెల్లువెత్తుతున్న అనుమానాలు




**సూర్య, తిమ్మాపూర్**

బతుకుదెరువు కోసం విదేశాలకు వెళ్లి, తిరిగి వచ్చిన కొద్దిరోజులకే ఓ యువకుడు ప్రాణాలు కోల్పోవడం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన బనక చందు (33) అనుమానాస్పద స్థితిలో శవమై కనిపించడం స్థానికం గా కలకలం రేపింది.మల్లాపూర్ గ్రామానికి చెందిన చందు ఉపాధి నిమిత్తం గత 2 సంవత్సరాలు గా దుబాయ్‌లో ఉండే వారు. కేవలం రెండు నెలల క్రితమే ఆయన స్వగ్రామానికి తిరిగి వచ్చారు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన ఎంతకీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందో ళన చెందారు. కాగా, మన్నెంపల్లి శివారులోని డి-4 కెనాల్‌లో చందు మృతదేహం తేలియాడుతూ కనిపించింది. చందు శరీరంపై పలుచోట్ల గాయాలు ఉండ టంతో, ఇది ప్రమాదవశాత్తు జరిగిన మరణం కాదని, ఎవరో పథకం ప్రకారం హత్య చేసి కాలువలో పడేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చందు మరణ వార్త విన్న తల్లిదండ్రులు, స్నేహితులు గుండెల విసేలా రోదిస్తున్న తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణా ల్లో దర్యాప్తు జరుపుతున్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే ఇది హత్య నా లేక మరేదైనా కారణమా అనేది స్పష్టమవుతుందని పోలీసులు తెలిపారు.


## హెచ్చరిక

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన మంద లావణ్య, W/o. Late శ్రీనివాస్, నివాసం: గోపాల్‌పూర్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండలం మరియు జిల్లా కరీంనగర్ గారు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జ్,కరీంనగర్ యందు Partition and Separate Possession అనుదావా O.S. No. 17/2025 Defendant No.3 ఉన్నారు. ఇట్టి దావాను అనుములు @ మంద అంజవ్వ మరియు ఊరడి ఇందిర అనే వారు నా క్లయింట్‌తో పాటు మంద మల్లయ్య మరియు మంద నారాయణ అనే వారి పైన ఫైల్ చేయడం జరిగింది. పై దావా కోర్ట్‌లో పెండింగ్లో ఉన్నందున ఎవరు కూడా క్రింద చూపబడిన షెడ్యూల్ భూమిని క్రయ విక్రయం చేయరాదు. చేసినచో అవి చెల్లనేరవు మరియు వారికి ఏలాంటి హక్కులు సంక్రమించవు మరియు మా క్లయింటు తీసుకోబోవు చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అగుదురు అని హెచ్చరించనైనది. పైన పేర్కొన్న వ్యక్తులు క్రింద చూపబడిన భూమిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చినందున బహిరంగ ప్రకటన ద్వారా ఇట్టి విషయాన్ని తెలియజేయడం జరుగుతుంది. ఇట్టి భూమి గోపాల్‌పూర్ - దుర్శేడ్ గ్రామము, కరీంనగర్ రూరల్ మండలం మరియు జిల్లాలోని Sy. No. 195 దీనికి హద్దులు: తూ: కోరుకంటి నారాయణ రావు గారి భూమి, ప: SRSP కెనాల్ భూమి, ఉ: SRSP కెనాల్ భూమి, దః, గుండ హరి ప్రసాద్ గారి భూమి.

ఇట్లు

T.VENUGOPAL, Advocate


# కోఆప్షన్ పదవులకు ఆశావహుల ప్రయత్నాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇటీవల జరిగిన మున్సిపల్ పోరులో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావాహులు పెరుగడంతో పలువురికి కో ఆప్షన్ పదవులు ఇస్తామని ఆయా రాజకీయ పార్టీ లు హామీ ఇచ్చాయి. కౌన్సిలర్ టికెట్లు ఆశించి భంగ పడ్డ వారు, ఓటమి పాలయిన వారు, సుధీర్ఘ కాలంగా పార్టీ ల్లో పని చేసిన నేతలు,మాజీ కౌన్సిలర్లు వీటిపై ఆశలు పెట్టుకొం టున్నారు.కో అప్షన్ సభ్యుల ఎన్నికలు ఇలా మున్సిపల్ నూతన చట్టం 2019 ప్రకారం 60 రోజుల్లో కో అప్షన్ పదవుల ఎన్నికలకు మున్సిప ల్ కమిషనర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలి. మున్సిపల్ పాలక వర్గాల తొలి సమావేశం నిర్వహించిన నాటి నుంచి 60 రోజుల్లో కో అప్షన్ సభ్యుల నియామాక ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అర్హత కలిగిన అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. మైనారిటీ కోటా కింద పోటీ చేసే వారు తమ కుల ధ్రువీకరణ పత్రం ను నామినేషన్ తో జత చేయాలి. పదవుల కంటే ఎక్కువ పోటీ ఉంటే కౌన్సిలర్లు చేతులెత్తే విధానం ద్వారా లేదా రహస్య వోటింగ్ ద్వారా కో అప్షన్ సభ్యులను ఎన్నుకుంటారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులైన వారు లేదా ఇతర చట్ట పరమైన కారణాల వలన అనర్హులు అయిన వారు కో అప్షన్ సభ్యులు గా పోటీ చేసేందుకు వీలు లేదు. జిల్లా లో జగిత్యాల



మున్సిపాలిటీలో పాలక వర్గం తొలి సమావేశం ఫిబ్రవరి 28న జరిగింది.ఈ మున్సిపాలిటీలో 50 వార్డు లు ఉండగా 5నుంచి 6 వరకు కో అప్షన్ పదవులు ఉండే అవకాశం ఉంది. మున్సిపల్ నూతన చట్టం 2019 సెక్షన్( 4) 5 ప్రకారం మున్సిపల్ కో అప్షన్ సభ్యులకు కూడా కౌన్సిలర్ల తో సమాన హోదా ఉంటుంది. మున్సిపల్ పాలక వర్గం ఉన్నంత వరకు కో అప్షన్ సభ్యులు గా కొనసాగుతారు. మున్సిపల్ సమావేశాల్లో వీరు పాల్గొనవచ్చు. ప్రజా పాలనపై చర్చలు చేయవచ్చు. గౌరవ వేతనం, ప్రోత్సాహకాలు పొందే వీలుంది. పలు అవకాశాలు ఉన్నందున జగిత్యాల మున్సిపాలిటీలో కో అప్షన్ సభ్యుల పదవులు దక్కించుకునేందుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజేంగి నందయ్య లను, కోరుట్ల,మెట్ పల్లి మున్సిపాలిటీల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగా రావును, ధర్మపురి లో మంత్రి అడ్లూరి లక్ష్మన్, రాయికల్లో ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను ప్రసన్నం చేసుకునేందుకు పలువురు నేతలు చక్కర్లు కొడుతున్నారు.టిక్కెట్లు దక్కని వారికి, ఓడిపోయిన మాజీ కౌన్సిలర్లకు, మద్దతుగా నిలిచిన వివిధ సంఘాల ప్రతినిధులకు మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో నేతలు హామీలిచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి మున్సిపాలిటీలో ఒక్కో పదవికి 10 మంది వరకు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులతో పాటు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వారి సంఘాల ప్రతినిధులు,కాంగ్రెస్ సేవాదల్ తరపున భోగోజి ముకేశ్ ఖన్నా ల ఆధ్వర్యంలో వారి ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మైనారిటీ నేతలు సైతం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజేంగి నందయ్యలను, జగిత్యాలమున్సిపాలిటీలో చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను, మిగతా మున్సిపాలిటీల్లో చైర్మన్ లను కౌన్సిలర్లను కలుస్తు దరఖాస్తులు సమర్పిస్తు అవకాశం కోసం ప్రయ త్నాలు చేస్తున్నారు.ఏకగ్రీవం కాకుండా ఒక వేల ఓటింగ్ జరిగితే మద్దతు ఇవ్వాల్సింది గా కౌన్సిల ర్ల తో ఆశా వహులు మంథనాలు జరుపుతున్నారు.



# డంపింగ్ యార్డును తరలించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టుతుంది

(మొదటి పేజి తరువాయి)

సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ డంపింగ్ యార్డును తరలిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీ మేరకు ప్రభుత్వం డంపింగ్ యార్డును శాశ్వతంగా తరలించే దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు.కరీంనగర్ నుంచి డంపింగ్ యార్డును వరంగల్-కరీంనగర్ మధ్య ప్రాంతంలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ప్రస్తుతం రోజూ వచ్చే చెత్త నిర్వహణతో పాటు ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలను తరలించే విధానంపై ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. దాదాపు 40 సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తరలించేందుకు సమయం పడుతుందని, అయితే ఏడాది లోపే సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కార్పొరేటర్ అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**సూర్య గన్నేరువరం**

గునుకుల కొండాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఉప సర్పంచ్ రాజు మరియు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు.లయన్ చిదుర సురేష్ గవర్నర్, డాక్టర్ భాస్కర్ మడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ (రేకుర్తి) సహకారంతో కరీంనగర్ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం సుమారు 20 నుంచి 30 మందిని కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేసి బస్సులో రేకుర్తి ఆసుపత్రికి తరలించారు.ఎంపికైన వారికి ఉచిత రవాణా, భోజనం, వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పించి కంటి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి గ్రామానికి పంపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జనగణన - 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశిం చారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయ ంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జీ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ్ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుగా ఎంపీ డీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగాఉపాధ్యాయు లను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండ లానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డిజిటల్ విధాన ంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూ మరేషన్) అని వివరిం చారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు.జిల్లా ప్రధాన గణన అధికారి గా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడిం చారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణ నలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల



# సమాజంలో శాంతి విలువల పెంపుకై పాస్టర్లు ముందుండాలి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### - పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంకు శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీ కన్వెన్షన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో శాంతి, నైతిక విలువలను పెంపొందించడంలో పాస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.



మతపరమైన సేవలతో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రజల్లో మంచి మార్పు తీసుకురావడానికి పాస్టర్లు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో నాయకులు భాగస్వాములు కావాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణంలో రూ.1 కోటి 30 లక్షలతో క్రిస్టియన్ భవన్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. క్రిస్మస్ సందర్భంగా రిజిస్టర్ అయిన చర్చిలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

### - పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి - మున్సిపల్ కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, కళ్యాణి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణం పెద్దూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి 8వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ దొంతినేని కళ్యాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక కీలకమైన మలుపు అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపు



నిచ్చారు. పాఠశాలలో నేర్చుకున్న విలువలే భవిష్యత్తుకు బలమైన పునాది అని వారు పేర్కొన్నారు.

**- ఒత్తిడిని జయించి, విజయం సాధించాలి**

ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరీక్షల పట్ల భయం వీడి, ఒత్తిడిని అధిగమించి ప్రశాంతంగా రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పరీక్షల సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి ఛైర్పర్సన్ తిప్పవరం సుధా, సత్యనారాయణ, అశోక్ రావ్, ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, లకావత్ ఉమా, జైరాజమల్లు, ఈ.రవికుమార్, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిప్పలపల్లి గ్రామంలో పునరుద్ధరించిన పశువుల నీటి తొట్టి...

### - పశువుల కోసం తిరిగి నీటితో నింపిన తొట్టి - సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో పునరుద్ధరణ

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో గతంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ధ్వంసం చేసిన ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గ్రామసభలో ప్రస్తావించగా, సర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో ప్రత్యేకంగా గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో జరిగిన చర్చల అనంతరం పాత



స్థలంలోనే పశువుల నీటి తొట్టిని తిరిగి నిర్మించాలని తీర్మానం చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి చర్యలు చేపట్టారు. గ్రామసభ తీర్మానం మేరకు పాత స్థలంలోనే పశువుల నీటి తొట్టిని పునరుద్ధరించి శుభ్రపరిచి నీటితో నింపించారు. దీంతో గ్రామంలోని పశువులకు తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమైందని గ్రామస్తులు తెలిపారు. పశుసంవర్ధకానికి అవసరమైన సదుపాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రజా సంపదను కాపాడుకోవాలని, అక్రమ ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోయినపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - 45 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీ
### - మహిళలు ఆర్థికంగా ఎదగటానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

**సూర్య బోయినపల్లి**



బుధవారము రోజున ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోయినపల్లి గ్రామంలోని ధరిత్రి, శ్రీలక్ష్మి తులసి గ్రామ సంఘాలకు భవన నిర్మానానికి భూమి పూజ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేయడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా శక్తి కార్యక్రమాలు మహిళలకు ఏర్పాటు చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది. జాగృతి మండల సమైక్య సభ్యులందరికీ ఈ సంవత్సరంలో 45 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. బూరుగుపల్లిలో సిసి రోడ్డు శంకుస్థాపన, వికలాంగునికి మంజూరైన స్కూటీని అందజేశారు. ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా ఇస్తున్న క్యాటిల్ షేడ్స్, ఫౌల్ట్రి ఫాం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలలో ప్రగతి సాధించిన సిబ్బందికి అధ్యక్షులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ గీత, ఎంపీడీవో భీమ జయశీల, ఎంపీఓ శ్రీధర్, ఏఎంసి అధ్యక్షులు ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, ఏపీఎం ఐకెపి పవన్ కుమార్, ఏపీవో సబిత, సీసీలు వార్డు సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పౌచు, హాల్ టికెట్ కవరు అందచేత

**సూర్య బోయినపల్లి**



మండలంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ యందు పనిచేస్తున్న ఒడ్నాల జగన్మోహన్, ఒడ్నాలఉదయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పౌచు, హాల్ టికెట్ కవరు, పెన్నులు, పెన్సిల్స్, స్కేలు మొదలైన వాటిని విద్యార్థులకు మనం మండల విద్యాధికారి చేతుల మీదుగ మోడల్ స్కూల్లో అందించడం జరిగినది. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆనంతారంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు ఆహ్వానం

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని అనంతారం గ్రామంలో సీతారాముల దేవాలయంలో ఈ నెల 23 నుంచి 27 వరకు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలకు భారీగా భక్తులు తరలిరావాలని ఆహ్వాన పత్రిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆలయ వేద పండితులు, గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం పత్రిక ప్రతిష్ట చేసి గ్రామ ప్రజలందరినీ మహోత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక వార్డ్ మెంబర్లు, ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం పరుశురాం, మండల రిపోర్టర్ బొంగోని రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ‘స్వచ్ఛ భారత్’

**సూర్య, వేములవాడ**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ ఆఫీసర్లు, హెడ్ నర్సెస్, నర్సింగ్ సూపరిండెంట్లు, అలాగే వైద్యులు డా.రవీందర్, డా.పెంచలయ్య, డా.చారి, డా.రాజశ్రీ, డా.తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది ఆసుపత్రి ఆవరణను, ఆసుపత్రి లోపల వార్డులను శుభ్రంగా చేశారు. అలాగే, ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతను పాటించాలన్న సూచనలను అందుకున్నారు. ఈ కార్యక్రమం రోగుల సౌకర్యం, ఆరోగ్య పరిరక్షణలో ఒక కీలకమైన చర్యగా నిలిచింది.

## మహిళా సమాఖ్య భవనం భూమి పూజ

**సూర్య, తంగళ్ళపల్లి**



మండలంలోని అంకుసాపూర్‌లో మహిళా సమాఖ్య భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంచ శ్రీనివాస్ మాట్లాడుతూ...మహిళా సమైక్య భవనంతో మహిళలకు లబ్బి చేకూరుతుందని పేర్కొన్నారు. వార్డు సభ్యులు రేగుల రేఖ, సావనపల్లి బాలయ్య, సుకన్య, ముత్తయ్య, పర్ష రాములు మహిళలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.



నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

జగిత్యాల

గురువారం 12 మార్చి 2026 4


# మెగా ఎడ్యుకేషన్ ఫేర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని టిఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మెగా ఎడ్యుకేషన్ ఫేర్‌కు సంబంధించిన పోస్టర్‌ను జగిత్యాల పట్టణంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డా.ఎం.సంజయ్ కుమార్, డా.కల్వకుంట్ల సంజయ్ కుమార్‌తో కలిసి బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించేందుకు మెగా ఎడ్యుకేషన్ ఫేర్ ఎంతో



ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలు విద్యాసంస్థలు పాల్గొనే ఈ ఎడ్యుకేషన్ ఫేర్ ద్వారా విద్యార్థులు వివిధ కోర్సులు, కెరీర్ అవకాశాలు అడ్మిషన్ ప్రక్రియపై నిపుణుల నుండి ప్రత్యక్షంగా సమాచారం పొందవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భవిష్యత్‌కు సరైన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మునిపట్ల రాజేందర్,మునిపట్ల దేవేందర్, తెలంగాణ విద్యా సమితి చైర్మన్ తారక్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి శ్రీనివాస్, కరీంనగర్ టౌన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజ్, రవీందర్, తెలంగాణ విద్యా సమితి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జనగణన-2027 తొలిదశ శిక్షణ ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జనగణన-2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలి దశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెన్సెస్‌కు సంబంధించి జిల్లా, చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం జగిత్యాల జిల్లా ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 11 నుండి 13 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల



వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, చార్జ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం

**సూర్య, రాయికల్**

మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జయీభవ విజయీభవ 2.0" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అందించిన ఆశీస్సులు, పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించేందుకు సూచించిన పంచసోపానాల కరపత్రాలను విద్యార్థులకు అతిథులు అందజేశారు. విద్యార్థులకు కలెక్టర్ సందేశాన్ని అందజేశారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు స్పష్టమైన ప్రణాళికతో,క్రమశిక్షణతో



చదివి వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ మంచి లక్ష్యంతో కృషి చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ) చైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాలుక లావణ్య,మహిళా ఉపాధ్యాయినులు, కరాటే ఉపాధ్యాయులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమవదారి సదాశివ్, ఆత్మ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాలుక లావణ్య,ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల వేణు లావణ్య,ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఉపాధ్యాయులు గాజంగి రాజేశం,రమేష్ రెడ్డి,హన్మంతరావు, జియావుద్దీన్,ముజాహిద్,స్వర్ణలత,శ్రీలత,నీరజ, నాగలక్ష్మి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**సూర్య, రాయికల్**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విజయం దిశగా పయనించాలని ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఆలూరు గ్రామ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో చదివి,మంచి ఫలితాలతో పుట్టిన గ్రామానికి,చదివిన పాఠశాలకు, విద్యనిచ్చిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వేల్పుల జీవరత్నం పదవ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మన్, ఉపాధ్యాయులు రమేష్,వినోద్,నరహరి,శంకర్ గ్రామ నాయకులు నల్లాల శేఖర్,చిలుక సంజీవ్ పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని పర్యటనలో భాగంగా పాత గూడూర్ చర్లపల్లిలో బాధిత కుటుంబాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ పలు కారణాలతో చనిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను బుధవారం పరామర్శించడం జరిగింది పాత గూడూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సుంకిశాల హనుమంతరావు,సతీమణి వసంత, చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు తిరుపతి కుమారుడు అక్షయ్ కుమార్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్,ఏలేటి కృష్ణారెడ్డి,గాజుల మల్లేశం, మెతుకు స్వామి, మహమ్మద్ రియాజ్, పడిదం నారాయణ, పడిదం వెంకటేష్, ఉప్పు రాజయ్య, చేరే శ్రావణ్, ఆరెల్లి బాబు, రాజ్ బట్టు, రామస్వామి, రాజకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఆత్మ చైర్మెన్‌గా కాటిపెల్లి గంగారెడ్డి నియామకం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల ఇటిక్యాల గ్రామ నాయకులు,మాజీ ఎంపీపీ కాటిపెల్లి గంగారెడ్డి జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్‌గా నియామకం అయ్యారు.కాగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్,సామల వేణు, రవీందర్ రావు,కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**సూర్య గొల్లపల్లి**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలనీ కోమల్ల జలంధర్ అన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పదవ తరగతి 100 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను జలంధర్ బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఏంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి, జీ స్కిల్స్ యజమాని ముంజంపల్లి రమేష్, వార్డ్ మెంబర్ సంగెం కళ్యాణ్ కుమార్, వార్డ్ మెంబర్ ఐతరవేని మధు మరియు ఐతరవేని వెంకటేష్, కత్తెర్ల హరీష్, ఓర్సు శేషి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్యామల చెరువుకు నీరు - రైతుల్లోహర్షం

**- ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం**

**సూర్య కొడిమ్యాల**



మండలంలోని సూరంపేట గ్రామంలోని శ్యామల చెరువుకు అధికారులు నీటిని విడుదల చేయడంతో గ్రామ రైతుల్లో ఆనందం నెలకొంది. సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులకు చెరువులోకి నీరు చేరడంతో ఉపశమనం లభించింది.గ్రామంలో సాగునీటి సమస్య తలెత్తడంతో సర్పంచ్ అక్కేనపల్లి గంగవ్వ చొరవ తీసుకుని స్థానిక రైతులతో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి చెరువుకు నీరు విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు శ్యామల చెరువులోకి నీటిని విడుదల చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సర్పంచ్ అక్కేనపల్లి గంగవ్వకు, వెంటనే స్పందించి చెరువుకు నీరు విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 12 మార్చి 2026


# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రంగాపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ 99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని, సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నా రు.రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే




కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు.గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,నూతన రేషన్ కార్డులు జారీ , సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని అన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన గత 2 సంవత్సరాల కాలంలో గత పాలకులు ఖజానా ఖాళీ చేసినప్పటికీ ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేస్తూ అద్భుతమైన పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగి స్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు గత పాలకులు అనేక వంకలు పెట్టి కోతలు విధించే వారని ఎమ్మెల్యే విమర్శించారు. రైతు పక్షపాతిగా ప్రస్తుత ప్రభు త్వం రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భీమా, రైతు భరోసా , సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు.మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలు నెలకు వేల రూపాయలు ఆధా చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చోరువ చూపాల న్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని, అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధా న్యత క్రమంలో చేపట్టాలని, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ, చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మంథని మున్సిపల్ ఛైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ లు, సర్పంచులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం నగరానికి అత్యవసరంగా రూ.3.36 కోట్ల నిధులు మంజూరు చేయండి

## -నగర మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నగరం లో పారిశుధ్యం, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు అత్యవసరంగా రూ.3.36 కోట్ల నిధులు మంజూరు చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై జిల్లాలోని మునిసిపాలిటీల ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఓరియెంటేషన్ సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రానున్న వేసవికాలంలో నగరంలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ తెలిపారు. ఈ



నేపథ్యంలో బోర్ బావుల మరమ్మత్తులు, కొత్త బోర్ బావులు తవ్వడం, నీటి పైప్‌లైన్లలో లీకేజీల మరమ్మత్తులు చేయడం, విలీన గ్రామాలు, ఇప్పటివరకు నీటి సరఫరా లేని ప్రాంతాలకు పైప్‌లైన్లు ఏర్పాటు చేయడానికి సుమారు రూ.1 కోటి అవసరమవుతుందని చెప్పారు. అలాగే నగరంలో వీధి దీపాల నిర్వహణ కోసం విడి భాగాల కొనుగోలు, కొత్త వీధి దీపాల ఏర్పాటు, ముఖ్య కూడళ్లలో మినీ హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి రూ.1.36 కోట్లు ఖర్చవుతాయని వివరించారు. నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి పారిశుద్ధ్య వాహనాల మరమ్మత్తులు, బ్లీచింగ్, సున్నం వంటి పనుల కోసం మరో రూ.1 కోటి అవసరమ వుతుందని అంచనా వేశామని తెలిపారు. నగర పాలక సంస్థ ఖజానాలో నిధుల కొరత ఉన్నందున సీఎస్ఆర్, డీఎంఎఫ్‌టీ, ఇతర అందుబాటులో ఉన్న వనరుల ద్వారా ఈ రూ.3.36 కోట్ల నిధులను అత్యవసరంగా మంజూరు చేయాలని కోరుతూ అంచనాలతో కూడిన ప్రతిపాదనలను మేయర్ కలెక్టర్ కు సమర్పించారు.

# మదర్ థెరెస్సా ఇంజనీరింగ్ కళాశాలలో

## వీ హబ్ వారిచే శిక్షణ తరగతులు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో వీహబ్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థినిలకు జాబ్ రెడీనెస్ అను అంశంపై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఇందులో భాగంగా వీ హబ్ యొక్క రిసోర్స్ పర్సన్ సూహిత మాట్లాడుతూ కళాశాలలో వీహబ్ కి సంబంధించి అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు వారం రోజుల పాటు కొనసాగుతాయని మరియు విద్యార్థినిల నైపుణ్యం మెరుగు పరచుటకై మరిన్ని శిక్షణలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో 100% ప్లేస్మెంట్ లక్ష్యంగా అత్యుత్తమ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఇందుకు గాను వీహబ్ యొక్క తోడ్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కన్నం. వెంకటేశ్వర్లు, అనిల్, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వంటగ్యాస్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ ఆగ్రహం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



రామగుండం అభివృద్ధి డీసీసీ అధ్యక్షులు, శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వంటగ్యాస్ ధరల పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై మరోసారి ధరల భారాన్ని మోపిందని ఆయన మండిపడ్డారు.గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.115 పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో గ్యాస్ ధరలు పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనాన్ని మరింత కష్టతరం చేస్తుందని విమర్శించారు.పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ పోరాటంలో సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని బుర్హాన్ మియాపేట్ గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా పశువుల్లో వ్యాప్తి చెందే గాలికుంటు వ్యాధిని నివారించేందుకు సుమారు 105 పశువులకు టీకాలు వేశారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పశు వైద్య సిబ్బంది సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు రజిత పాల్గొని మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని అన్నారు. పశుసంవర్ధక శాఖ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యురాలు ఝాన్సీ,సిబ్బంది, గ్రామంలో పాడి రైతులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి పద్ధతులను పాటించాలి

## - రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలి

## - వ్యవసాయ సంచాలకులు గుండా సునీత

**సూర్య, ఇల్లందకుంట**

రైతులు పంట మార్పిడి పద్ధతులను, రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ ఎరువులను ఉపయోగించాలని వ్యవసాయ సంచాలకులు గుండా సునీత అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండలం సిరిసేడు క్లస్టర్ రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన వ్యవసాయ విధానాలను రైతులు అలవర్చుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంటలు, పప్పు దినుసులు పొలంలో కలియదున్ని జీవన ఎరువులను వాడడం వల్ల భూమి యొక్క కర్బన శాతం పెంచుకోవచ్చు అని, పోషకాల లభ్యతను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. అనంతరం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించి సహజ వనరులను ఉపయోగించుకొని సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులను తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందాలని అన్నారు.



రైతులు జీవన ఎరువులు అయినటువంటి అజొస్పైరులం ఫాస్ఫరస్ బ్యాక్టీరియా, పొటాషియం మోబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి సహజ ఉత్పత్తులను వాడి ఎరువుల కృత్రిమ ఎరువులను తగ్గించుకోవడం పంట సంరక్షణకై పంచగవ్య, దశపత్రి కషాయం వేపకషాయము లాంటివి వాడుకోవాలని అన్నారు.మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ శిలీంద్ర నాశనం ట్రైకోడెర్మాభిరెడ్డి సుడోమోనాస్ వాడకము, వాటి లాభాల గురించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా వరిలో వచ్చు తెగులు, కీటకాలు వాటి సస్యరక్షణ చర్యలు, ఉపయోగించవలసిన పురుగుమందులు, తెగుల మందుల మోతాదుల గురించి వివరించారు. అదేవిధంగా ఉద్యానవన అధికారి మంజువాని మాట్లాడుతూ ఆయిల్ పంట సాగు, వివిధ ఉద్యానవన పంటల మీద గల సబ్సిడీ వివరాలను, సాగు వివరాలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం స్రవంతి, ఏఈఓలు మమత, రాకేష్, రవళిక సంపత్ సిరిసేడు గ్రామ సర్పంచ్ రేనుకుంట్ల కుమారస్వామి, మర్రివానిపల్లి సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ నవీన్, భోగంపాడు ఉపసర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# 14న జరిగే అంజన్నఆశీర్వాద యాత్ర సక్సెస్ చేయాలి...

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈ నెల 14న తలపెట్టిన "మహా పాదయాత్ర"ను బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతలు, కార్పొరేటర్లతో బుధవారం రోజున కరీంనగర్‌లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్‌లో "అంజన్న ఆశీర్వాద యాత్ర" సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పదవిని బిజెపికి ఎప్పగిస్తే తన పార్లమెంటు పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలి నడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రకటించారన్నారు. అంజన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా బిజెపిని ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని అప్పగించడంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



మొక్కు చెల్లించుకోవడానికి సిద్ధమయ్యారని, ఆ మేరకే ఈనెల 14న అంజన్న ఆశీర్వాదయాత్ర పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఉపసర్పంచులు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు దాదాపు పదివేల మంది కార్యకర్తలతో కలిసి ఈ మహా పాదయాత్ర ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేయబోతున్నారని తెలిపారు.ముఖ్యంగా 14వ తేదీనే 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తేతకుండా, క్రమశిక్షణతో యాత్ర ముందుకు కొనసాగాలన్నారు.14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని సూచించారు.ముఖ్యంగా బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులంతా తప్పకుండా అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనాలన్నారు. 14న ఉదయం 7 గంటలకు కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుందనీ, రేకుర్తి, కొత్తపల్లి,గంగాధర,పూడూరు,కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకోవడం జరుగుతుంది అని, దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించనున్నారని తెలిపారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, వాసాల రమేష్, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, ఓదెలుతో పాటు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ బాధ్యులు, వివిధ మోర్చాల బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి

## - ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయండి - మేయర్ కోలగని శ్రీనివాస్‌కు బిఎంఎస్ నేతల వినతి..

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ బుధవారం రోజున భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు నగర మేయర్ కోలగాని శ్రీనివాస్‌ని కలసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రధాన రహదారులు, మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో కూరగాయలు, చిరు సామాగ్రిని విక్రాయిస్తు జీవనోపాధిని పొందుతున్నామని తరచూ మున్సిపల్ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు తమ సామాగ్రిని జప్తు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కలెక్టర్ బంగ్లా ఎదురుగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి, వెంటనే అందుబాటులోకి తీసుకురావాలిని దీనివల్ల వ్యాపారులకు శాశ్వత వేదిక లభిస్తుందిని కోరారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వీధి వ్యాపారులను వేధిస్తున్నారని, సామాగ్రిని జప్తు చేస్తున్నారని వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించడం మానుకోవాలని కోరారు. మార్కెట్ అందుబాటులోకి వచ్చే వరకు వీధి వ్యాపారులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, స్ట్రీట్ వెండార్స్ నాయకులు ఆకుల తిరుపతి, నక్క అరుణ్, రమణయ్య, శ్రీనివాస్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల కేశవపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో అంతరాష్ట్ర దొంగల గ్యాంగ్ ద్వారా చోరీ జరిగిందని, వారు ఈ పరిసర ప్రాంతాల్లోనే తిరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ప్రకటించింది.ఈ దొంగలు పరిసర మండలాల గ్రామాల్లో కూడా మళ్లీ చోరీలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం ఉంది. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఇళ్ల తలుపులు, కిటికీలు బాగా లాక్ చేసుకోవాలని, ఇళ్లను ఎక్కువ రోజుల పాటు ఖాళీగా వదిలి వెళ్లకండని, రాత్రి, పగలు సమయంలో అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేయాలని, గ్రామంలో కొత్తగా తిరిగే వ్యక్తుల పై జాగ్రత్తగా గమనించండని, మీ గ్రామాల్లో, శివారులో కొత్తగా గుడారాలు వేసుకొని నివసిస్తున్న ఇతర రాష్ట్రాల వ్యక్తులు ఉంటే వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మీ విలువైన నగలను భద్రంగా భద్రపరచుకోవాలని, గ్రామ భద్రత కోసం పక్కింటివారితో పరస్పరం సమాచారం పంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ప్రకటనలో కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎల్లబోతారం, వల్లంపహాడ్, నగునూరు గ్రామ శివారులో గల మూల వాగులో కొందరు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారంతో వాగు పరిసరాలలో పెట్రోలింగ్ నిర్వహించగా ఎలబోతారం గ్రామానికి చెందిన పైడి అజయ్ అనునతడు వాగు నుండి ఇసుకను దొంగలించి తన ట్రాక్టర్ నందు ఇసుకను నింపుకొని కరీంనగర్ వైపునకు తరలిస్తుండగా వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.అట్టి ట్రాక్టర్‌ను సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలను సీజ్ చేస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## రాంపూర్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ హుజురాబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు ఏడు రోజుల స్పెషల్ ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ఫ్రీ హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ ఫ్రీ హెల్త్ క్యాంపులో ఈ డాక్టర్ తులసి దాస్, డాక్టర్ శశాంక్, డాక్టర్ ప్రత్యూషలు పాల్గొని రాంపూర్ గ్రామస్తులకు పరీ క్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఇంటింటి కి వెళ్లి గ్రామస్తులను ఫ్రీ హెల్త్ క్యాంపునకు విద్యార్థిని, విద్యార్థులు తీసుకొ చ్చారు. ఈ క్యాంపులో గ్రామ సర్పంచ్ సింగేత గణేష్, పారామెడికల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.కాగా డాక్టర్ సరళ ఝాన్సీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు.

## విజన్ హై స్కూల్‌లో పండ్లు, కూరగాయల ప్రదర్శన

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రేకుర్తిలోని విజన్ హై స్కూల్‌లో ఫ్రూట్స్, వెజిటేబుల్ ఫెస్ట్ ఏర్పాటు చేసుకుని విజన్ కిడ్స్ విద్యార్థులు తీసుకొచ్చినటువంటి వివిధ రకాల పండ్లు మరియు కూరగాయలను స్కూల్ ఆవరణలో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ విచ్చేసి ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కిడ్స్ విద్యార్థులందరిని అభినందిస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు మరియు కూరగాయలు తీసుకోవడం వల్ల ఉపయోగాలను అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు మరియు కూరగాయలను నిత్యజీవితంలో ఎక్కువగా తీసుకుంటూ జంక్ ఫుడ్, చాక్లెట్స్ లాంటివి తీసుకోకూడదని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పండ్లు మరియు కూరగాయలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణి వెంకట్, ఇంచార్జ్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు నైపుణ్యం తప్పనిసరి

## - టెక్నాలజీని అందుపుచ్చుకోవాలి - అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కోర్సుల్లో చేరాలి

## - విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రస్తుత రోజుల్లో విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని, అప్పుడే ఉపాధి మార్గాలు లభిస్తాయని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు "అకాడమిక్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాం" కార్యక్రమానికి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మార్కులతో పనిలేదని, మంచి స్కిల్స్ కనబరిచిన వారే రాణించగలరని అన్నారు. రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో "అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్" (ఏ.ఈ.డి.పీ) కోర్సుల ద్వారా విద్యార్థులకు చదువుతోపాటు వృత్తివిద్య, నైపుణ్య రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది 1200 మంది ఈ శిక్షణ పూర్తి చేసుకొని, పలు రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. ఈ ఏడాది 8 వేల మంది విద్యార్థులకు ఈ శిక్షణకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఏఈడీబీ కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఏ.ఈ.డి.పిపై అధ్యాపకులకు త్వరలో శిక్షణ ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు విద్యార్థులను ప్రోత్సహించి ఏఈడిపి కార్యక్రమంలో 100 శాతం సీట్లను నింపాలని కోరారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేనా మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, విద్యార్థులు పలు రంగాల్లో శక్తి సామర్థ్యాలు చాటేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కళాశాలల నుండి విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను నేర్చుకుని వెళ్లాలని తెలిపారు. ఏ ఈ డి పి ద్వారా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాల విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యం నేర్చుకొని భవిష్యత్తులో స్థిరపడడానికి ఏఈ డిపి ఒక మంచి వేదిక అని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ సహకారంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వివిధ రంగాల్లో శిక్షణ పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి తమలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ఈ శిక్షణల ద్వారా మరింత పట్టు సాధించాలని సూచించారు. శాతవాహన వైస్ ఛాన్సిలర్ యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఏ ఈ డి పి కార్యక్రమాలపై యూనివర్సిటీ పరిధిలోని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. తద్వారా అనేక మంది విద్యార్థులకు ఏఈడిపి కార్యక్రమం ద్వారా శిక్షణలు ఇప్పించి తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, శాతవాహన రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.






# తెలంగాణ రాష్టంలో మహిళలను కోటీశ్వరుడు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - మహిళలు ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదగాలి - చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలంలోని కొండన్నపల్లి, హిమ్మత్ నగర్, చిన్నాచంపల్లి, ఉప్పరమల్యాల, గోపాలరావుపల్లి, ఇస్లాంపూర్, వెంకటాయపల్లి, కొండాయపల్లి, చర్లపల్లి(ఆర్), ర్యాలపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఒక కోటి పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మహిళా సంఘ భవనాల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహిళల సంక్షేమ మం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ పథకాలన్నీ మహిళలే కేంద్రంగా అమలు చేస్తున్నట్లు తెలి పారు. మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, ఇందిర మ్మ ఇండ్లు వంటి పథకాలన్నీఇస్లాంపూర్‌లో ఎల్లమ్మ దేవాలయం ప్రహరీ గోడ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల పేరుతోనే అమలవుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ప్రగతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామ్ రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురు మల్ల మనోహర్, సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్,రెండ్ల శ్రీనివాస్,బిర్ల ఆనందం,గుడి రజిని ప్రవీణ్,బారజు ప్రభాకర్ రెడ్డి,బాసవేణి శ్రీనివాస్, అరె తెజ శ్రీ రాజశేఖర్, దాసరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# భవనాల నిర్మాణాలకు ప్రోసిడింగ్ అందించిన ఎమ్మెల్యే

**సూర్య రామడుగు**

చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్నఅంబేద్కర్ సంఘం భవనం నిర్మాణం కోసం 5లక్షలు విశ్వబ్రహ్మణ సంఘ భవనం కోరకు 5లక్షలు రూపాయల నిదులకు సంభందించిన ప్రోసిడింగ్ పత్రాలను డిసిసి జిల్లా అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంఘాల అధ్యక్షులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరిష్, గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, దేశరాజుపల్లి మాజి సర్పంచ్ కోల రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శ్రీను,మాజి కోఅప్షన్ సభ్యులు సల్లాఉద్దీన్, మైనర్టీ సేల్ మండల అధ్యక్షులు అసిఫ్, నాయకులు జెట్టిపెల్లి వీరయ్య, నీలం చిన్న, అంబేద్కర్ సంఘం, విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షులు పెద్దమనుషులు, యువకులు పాల్గోన్నారు.



# అంజన్న ఆశీర్వాద మహా యాత్రను విజయవంతం చేయండి

**సూర్య వీణవంక**

రాబోయే "అంజన్న ఆశీర్వాద మహా యాత్ర"ను పురస్కరించుకుని హిందూ బంధువులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి అడుగు అడుగున నడుస్తూ ఈ యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ సన్నాహకాల్లో భాగంగా జరిగిన సమావేశంలో బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మాజీ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, ఎంగటి శ్రీనివాస్, దాసరి భాస్కర్, బొంగోని సదానందం, ఉడుత కుమార్, బండారి తిరుపతి, నల్లగొండ సదానందం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్

**సూర్య కరీంనగర్**



సంచార, అర్ధసంచార, విముక్త జాతుల ఆర్థిక-సామాజిక స్థితిగతులపై రూపొందించిన సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని కరీంనగర్ మేయర్ కోలగని శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో సంచార జాతులపై సామాజిక సమరసతా వేదిక నిర్వహించిన ఈ సర్వే అభినందనీయమన్నారు. సమరసతా వేదిక ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 26 నుంచి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగలకు చెందిన 1450 కుటుంబాలను 70 మందికి పైగా కార్యకర్తలు కలసి సుమారు 7000 మందికి పైగా వివరాలు సేకరించారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై 25కు పైగా ప్రశ్నలతో సర్వే నిర్వహించి, మ్యాప్‌లు, గ్రాఫ్‌లతో 136 పేజీల పుస్తకంగా ప్రచురించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షుడు తుమ్మల రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు, బోయిని పురుషోత్తం, కనికరం లక్ష్మణ్, ఉండేటి శ్రీకాంత్, దావు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్, కార్పొరేటర్లకు సన్మానం

**సూర్య కరీంనగర్**



నగరంలోని బద్దిపల్లి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మేయర్, పలువురు కార్పొరేటర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు రాచమల్ల సందీప్, ఉపాధ్యక్షుడు మునిగాల అనిల్ ప్రధాన కార్యదర్శి కోల ప్రభాకర్, కోశాధికారి రాచమల్ల సంజీవ్, సంయుక్త కార్యదర్శి పెరుక శ్రీకాంత్, ప్రచార కార్యదర్శ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోర్తి అనిల్, మునిగాల సుమన్,సభ్యులు పోరెడ్డి నరేందర్ రెడ్డి, రాచమల్ల రాజిరెడ్డి, పోర్తి మల్లారెడ్డి,రాచమల్ల సుగుణాకర్,మంగళారపు పృద్వి,రాచమల్ల శ్రీధర్, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నగర అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రజాప్రతినిధులను గౌరవించుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, 23వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి రాజకుమార్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్, 1వ డివిజన్ కార్పొరేటర్ భారీ జితేందర్-అపర్ణ, 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రమ-శివరాం, మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన

## - విద్యార్థినులకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం, ఆరోగ్యంపై కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని విద్యార్థినులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సన్ ఎకో ఫ్రెండ్లీ జూట్ బ్యాగ్ సీఈఓ సవిత జూట్ బ్యాగుల తయారీపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. విద్య, రవళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని జూట్ బ్యాగుల తయారీ విధానాన్ని నేర్చుకున్నారు.

# ఇఫ్కో నానో ఉత్తమ ఆదర్శ రైతుగా గొడుగు స్వామి యాదవ్

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గొడుగు స్వామి యాదవ్ ఇఫ్కో నానో యూరియా ఆదర్శ రైతు పురస్కారం బుధవారం కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి చేతులమీదుగా అందుకోవడం జరిగింది. తనకున్న వ్యవసాయ భూమిలో, కౌలు తీసుకున్న భూమిలో నానో యూరియాను వరి, మొక్కజొన్న పంటలపై పిచికారి చేసి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఈ అవార్డును ఇఫ్కో నానో కంపెనీ వారు ప్రధానం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు.

# మానవ సం"బంధాలు".. మంట కలిసిన వేళ..

**సూర్య రామడుగు**







"మాయమైపోతున్నడమ్మా.... మనిషన్నవాడు... ఓ.. ఓ ...మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు.... కూటికో కోటికో ఒక్కడే ఒక్కడు యాడఉన్నడోకానీ కంటికి కనరాడు... మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... నిలువెత్తు స్వార్ధము నీడలా వస్తుంటే.. చెడిపోక ఏమైతదమ్మా.... ఆత్మీయ బంధాల ప్రేమ సంబం ధాల దిగజారుతున్న డోయమ్మ... అంటూ ఆనా డు అందెశ్రీ రాసిన పాట నేటి సమాజంలో అక్షరా ల నిజం అవుతుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు..ప్రస్తుత సమాజంలో రోజురోజుకు మానవ సంబంధాల (రక్త సంబం ధాలు) మధ్య విలువలు లేకుండా బంధాలను తెంచేస్తూ మానవత్వం మర్చిపోతున్నారు.. జల్సా లకు అలవాటు పడి డబ్బు నగలను ఇష్టాను సారంగా ఖర్చు చేసి తోటి సోదరుడి పెళ్లి కోసం డబ్బు నగదును తీసుకువచ్చి ఇవ్వాలన్నం దుకు కన్నతల్లిని కడతేర్చిన కసాయి కొడుకు ఒకరైతే ...సోదరుడి పేరు పై నాలుగు కోట్ల రూపాయల ప్రమాద ఇన్సూరెన్స్ చెల్లించి తోడబుట్టిన సోదరుడిని టిప్పర్ లారీ ఎక్కించి హత్య చేసిన ఘటన మరొ కటి... అక్రమ సంబం ధానికి అడ్డు వస్తున్నాడనే నేపంతో మామతో అక్రమ సంబంధం పెట్టుకొని నిండు నూరేళ్లు నీతోనే ఉంటానని బాసచేసిన భర్తనే హత్య చేసిన ఘట నలు మానవత్వం మర్చిపోయారని అనడానికి పరాకాష్ట ఈ ఘటనలే...మరి వివరాల్లోకి వెళితే. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో డిసెంబర్ 2 న అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతో కట్టుకున్న భర్త గాదె అంజయ్య 36 ను భార్య గాదె శిరీష తో పాటు శిరీష మామ లచ్చయ్యలు కలిసి అంజయ్యను హత్య చేసి గ్రామ శివారులో ఉన్న గాయత్రి కెనాల్ లో పడేశారు.. ఇంతే కాకుండా అంజ య్య పొలం వద్దకు వెళ్ళినప్పుడు ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయి చనిపోయా డని పోలీసులకు ఫిర్యాదు చేయటం గమనార్హం. ఇక మరో ఘటన రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేష్30 తన తోడబుట్టిన అన్న మామిడి వెంకటేష్ 37 ను నవంబర్ 29న టిప్పర్ మంరమ్మతు ఉందని చెప్పి వెనకాల టైర్ కింద పడుకో మని కుట్రలో భాగంగా ఒక్కసారి గా టిప్పర్ ను రివర్స్ గేర్ వేసి తొక్కించి హత్య చేశాడు. నరేష్ కోటి నలభై లక్షల అప్పుల్లో కూరుకుపోగా అప్పులు ఇచ్చిన వ్యక్తులు తీవ్ర ఒత్తిడి చేయడంతో మానసికంగా పరిపక్వత లేని నరేష్ సోదరుడు వెంకటేష్ ను చంపేందుకు కుట్ర లేపాడు. దీనిలో భాగంగా తోడబుట్టిన సోదరుడు వెంక టేష్ పై పలు కంపెనీలకు చెందిన 4.14 కోట్ల ఇన్సూరెన్స్ పాలసీలను చెల్లించాడు. తోడబుట్టిన సోదరుడు చనిపోతే ప్రమాదంలో చనిపోయాడని చిత్రీకరించి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కు చెల్లించిన కంపెనీల నుండి 4.14 కోట్ల రూపా యలు తీసుకొని అప్పుల్లో ఉన్న కోటి 50 లక్షలు అప్పులు చెల్లించి మిగతా డబ్బులతో జీవితంలో ఎంజాయ్ చేయవచ్చని నరేష్ మాస్టర్ ప్లాన్ చేశాడు. కానీ సోదరుని ప్రమాద ఘటన బెడిసి కొట్టడంతో డామిట్ కథ అడ్డం తిరగడంతోకట కటాల పాలయ్యారు. ఈ కేసులో సోదరుడితో పాటు మృతుడు మృతుడు మేనల్లుడు సాయి టిప్పర్ డ్రైవర్ మునిగాల ప్రదీప్ నిందితులు కటకటాలు లెక్కిస్తున్నారు. మార్చి 3 న రామడుగు మండల కేంద్రానికి చెందిన ఈరెల్లి అనిల్ కుమార్ అనే యువకుడు కన్నతల్లి ఈరెల్లి గౌరమ్మ 55 ను హత్య చేశాడు. జల్సా లకుఅల వాటు పడి అనిల్ కుమార్ తోడబుట్టిన సోద రుడు మహేష్ కుమార్ ఉపాధి నిమిత్తం విదేశా లకు వెళ్లి పంపిన లక్షలాది రూపాయలను తమ్ముడు అనిల్ కు పంపించేవాడు.. వీటితో పాటు తల్లిదండ్రులు వ్యవసాయం చేసి వచ్చే ఆదాయం కూడా అనిల్ కు ఇచ్చి బ్యాంకు లో ఆదా చేయమని ఇచ్చేవారు.. ఇలా దాదాపు పది 10 లక్షలతో పాటు బంగారు ఆభరణాలు బ్యాంకులో వేశాడు. కాగా ఈనెల 8న అన్న మహేష్ పెళ్లి ఉండడంతో పెళ్లి ఖర్చుల నిమిత్తం బ్యాంకులో ఉన్న డబ్బులు అన్ని తీసుకురావాలని తల్లిదం డ్రులు అనిల్ నుఒత్తిడి చేశారు. కానీ జల్సాలకు అలవాటు పడి బ్యాంకులో ఉన్న 9 లక్షలతోపాటు బంగారం తీసుకువెళ్లి విచ్చలవి డిగా ఖర్చు చేసి డబ్బులు అడిగినందుకు కన్నతల్లి ఈరెల్లి గౌరమ్మను ఇంట్లో ఎవరు లేని సమయంలో కత్తితో కన్నతల్లిని హత్య చేసి కసాయి కొడుకుగా మారి జైల్లో ఊచలు లెక్కిస్తున్నాడు.. లక్ష్మీపూర్ గ్రామంలో కట్టుకున్న భర్తను భార్య. ఇదే కేసులో కన్న కొడుకును కన్న తండ్రి.. రామడుగు మండల కేంద్రంలో ఇన్సూరెన్స్ డబ్బుల కోసం తోడబుట్టిన సోదరుడిని.. ఇదే కేసులో హత్యకు సహకరించిన మేనల్లుడు.. మరో ఘటనలో రామడుగు మండల కేంద్రంలో జల్సాలకు అల వాటు పడి తొమ్మిది లక్షలు బంగారు ఆభరణాలు ఖర్చు చేయగా తిరిగి ఇవ్వలేనని ఏకంగా కన్న తల్లిని హత్య చేసి కసాయి కొడుకుగా మారాడు. ఈ మూడు ఘటనలు కేవలం నాలుగు నెలల లోపే జరగటం గమనార్హం.. ఈ మూడు ఘట నల్లో జల్సాలకు అలవాటు పడి రక్తసంబం ధీకులను హత్య చేసి మానవత్వం మర్చిపో యారు.. ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు విలువలు లేకుండా "తెగింపు" చేస్తున్నారు. అనటానికి పై ఘటనలే అద్దం పడుతున్నాయి.

## ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతన్న వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్**



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మిట్టపల్లి వెంకటస్వామి తీగలగుట్టపల్లి నుండి జూపిటర్ మోటార్ సైకిల్‌పై కరీంనగర్ వైపు వస్తుండగా వెనుక నుంచి హోండా షైన్ మోటార్ సైకిల్‌ను అతివేగంగా నడిపిన వ్యక్తి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వెంకటస్వామికి తలకు, శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఒమేగా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటస్వామి బుధవారం ఉదయం మృతి చెందాడని ఆయన కుమారుడు మిట్టపల్లి ప్రశాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కరీంనగర్ రూరల్ పోలీసులు హోండా షైన్ బైక్ నడిపిన చొప్ప దండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన సింగసాని రాజకుమార్‌పై కేసు నమోదు చేశారు.మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు ఒకరి మృతి

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని బాపూజీనగర్ ప్రాంతానికి చెందిన షేక్ మహేబూబ్ (45) అనే వ్యక్తి రైల్వే పట్టాలపై మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ మహేబూబ్ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మృతుడి కి 22 సంవత్సరాల క్రితం వివాహం కాగా, కుటుంబ సమస్యల కారణంగా గత 15 సంవత్సరాలుగా కుమార్తె ఇంటి వద్ద ఉంటున్నాడు. మంగళవారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నిద్రలో లేచి మూత్ర విసర్జన కోసం ఇంటి సమీపం లోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లినట్లు సమాచారం. బుధవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఒక వ్యక్తి చనిపోయిన విషయం తెలుసుకున్న మహ్మద్ సల్మాన్ అనే వ్యక్తి మృతుని తల్లి మహ్మద్ ఫాతిమాకు సమాచారం అందించాడు. దీంతో ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చూడగా, రైల్వే పట్టాలపై మృతిచెందిన వ్యక్తి తన కుమారుడు షేక్ మహేబూబ్ అని గుర్తించారు. నిద్ర మబ్బులో మూత్ర విసర్జన కోసం వెళ్లి ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై గోదావరిఖని వన్‌టౌన్ ఎస్సై మనోహర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టపగలే చోరీ....

**- వృద్ధురాలి మెడలోనుండి పుస్తెల గొలుసు మాయం చేసిన మహిళ**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో పట్టపగలే ఓ ఇంటిలో గుర్తు తెలియని మహిళ చోరీ కి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో చెరుకు రాజిరెడ్డి, వినోద, ఇద్దరు వృద్ధులు ఒంటరిగా జీవిస్తున్నారు. ఇద్దరు కూతుర్లు వేరే గ్రామాల్లో నివసిస్తున్నారు. గ్రామంలో ఓ ఇంటి దగ్గర ఒక కార్యక్రమం ఉందని రాజిరెడ్డి వెళ్లిపోయారు. వెళ్లిన తర్వాత ఒంటరిగా ఉన్న వృద్ధురాలు దగ్గరికి గుర్తు తెలియని ఒక మహిళ ముసుగు ధరించి వచ్చి చెరుకు వినోద మెడలో ఉన్న మూడు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లింది. సి ఐ ప్రదీప్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ తో ఆనవాళ్లు వెతికించారు. దీని ఇంకా వివరాలు తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై మల్లేశం తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గడ్డివానిపల్లి గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్ వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా వెన్ను నొప్పితో ఇబ్బంది పడుతూ, కుటుంబం గూర్చి మానసికంగా బాధపడుతున్నాడని, ఈనెల 11 న ఉదయం సుమారు10:30 గంటలకు తన నివాసంలో గల రేకుల షెడ్ లో తాడుతో ఉరి వేసుకొని మరినించినాడని అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయాలి

**- జగిత్యాల జిల్లాలో సాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కృషి**

**- జిల్లాలోని తండాలు, గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యానికి ప్రత్యేక నిధులు**

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని మున్సిపల్ చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు గ్రామ సర్పంచులకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్ లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి.రాజ గౌడ్, జిల్లాస్థాయి అధికారులు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, మెట్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ లింబాద్రి, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత, రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ , కౌన్సిలర్లు,సర్పంచులు, వివిధ స్థాయిల అధికారులు, వివిధ స్థాయిల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరు తమ బాధ్యత గుర్తించుకొని 10 అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యంగా పెండింగ్ ఫైళ్ళు మరియు క్లియరెన్స్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈవిషయంలో జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్ష నిర్వహించాలని సూచించారు. అలాగే పరిశుభ్రత పారిశుద్ధ నిర్వహణ వీధి దీపాలు త్రాగునీటి సౌకర్యం వంటి అంశాలపై ఎన్నికైన గ్రామ పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులు కృషి చేయాలని ఇందులో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయాలని మరియు ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకొని ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. . 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు నిధుల కోరత లేకుండా చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కోరినట్లు తెలిపారు. గతంలో పుష్కరాలు జరిగిన సమయంలో అప్పటి ప్రభుత్వం ముందస్తుగా నిర్ణయాలు తీసుకోకపోవడంతో పుష్కరాల సమయంలో భక్తులు ఇబ్బంది పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2027 గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం ముందుగానే పనులు పూర్తి అయ్యే విధంగా ప్రణాళికా ప్రకారం అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటుందని వివరించారు. జగిత్యాల జిల్లా సాగునీటి రంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి సమస్యల పరిష్కారానికి అత్యధిక నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాజాత కళాకారుల బృందం చే ఏర్పాటుచేసిన కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజెంటేషన్ ఆకట్టుకోవాలి

**- సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలి - సర్పంచులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఆకట్టుకునే రీతిలో ప్రజెంటేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సమగ్రమైన వివరాలు స్లైడ్స్, వీడియోలతో సహా సిద్ధం చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సర్పంచులు వార్డు సభ్యులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల విజయవంతానికి తీసుకోవాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సర్పంచులు వార్డు సభ్యుల విధులు బాధ్యతలపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో తీసుకోవాల్సిన చర్యలు.. ఆదాయ వనరులను సమకూర్చుకోవడం.. వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం.. ఉపాధి పథకం వల్ల ప్రయోజనాలు వివిధ అంశాలపై వివరించాలన్నారు.




ముఖ్యంగా ఆదాయ వనరుల పెంపు.. గామాల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను తెలపాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రధాన అంశాలను అమలు చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ పరిష్కరణ ఆరోగ్యము సురక్షితంగా చేరండి.. సంక్షేమము.. పిల్లల భద్రత రక్షణ మరియు డ్రగ్స్కనో.. రైతులు వ్యవసాయం విద్య యువత క్రీడలు మహిళలు పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విద్యా వైద్యము సంక్షేమము వ్యవసాయము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యతలు ఇతర శాఖల్లో వినూతన కార్యక్రమాలపై స్లైడ్స్ వీడియోలు సమగ్ర సమాచారంతో శిక్షణ తరగతుల్లో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా ముందంజలో నిలిచేలా సర్పంచులు వార్డు సభ్యులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు అద్భుతమైన రీతిలో ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖల్లో సమగ్రంగా అన్ని వివరాలను సిద్ధం చేసి ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా అంశాల్లో సక్సెస్ స్టోరీలు ఆర్థిక అభివృద్ధి.. ఆదర్శంగా నిలిచే అంశాలను హైలెట్ చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి సంక్షేమ అధికారి ఎం సరస్వతి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, డివై ఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో సమానంగా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే కొనియాడారు. సాయుధ దళాల వార్షిక పునరుచ్ఛరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా బుధవారం పరేడ్ మైదానంలో నిర్వహించిన కవాతుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, శారీరక దారుఢ్యాన్ని కాపాడుకుంటూనే భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా సిబ్బందికి పలు కీలక అంశాలపై తర్ఫీదు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. అందులో ముఖ్యంగా ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, మాబ్ ఆపరేషన్, నాకబందిలతోపాటు పికెట్స్ నిర్వహణ, వీఐపీ బందోబస్తు, ప్రిసనర్, క్యాష్ ఎస్కార్ట్ విధుల నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ఫైరింగ్, రాత పరీక్షల్లో ఉత్తమ



ప్రతిభ కనబర్చిన వారికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు సర్ధపూర్ బెటాలియన్ ఫైరింగ్ రేంజ్లో జరిగిన శిక్షణను పర్యవేక్షించిన ఎస్పీ, స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం

**- ఎల్లమ్మ పట్నాలకు హాజరైన మేడిపల్లి సత్యం**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం లోని వెలిచాల గ్రామంలో సుడానిధుల నుండి 20 లక్షల నిధులతో సిసి రోడ్ల పనులకు డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా ఎల్లమ్మ ఆలయానికి వెళ్లి దర్శించుకోని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మెన్ నేరెళ్ళ శారద, గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



జవ్వాజి హరిష్, సర్వారెడ్డిపల్లి సర్పంచ్ కర్బుజా తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# వైన్స్ షాపులో భారీ మోసం

**- పనిలో చేర్చుకుంటే పంగనామం పెట్టారు...!**

**సూర్య, వీణవంక**



నమ్మినందుకు ఆ యజమానికి భారీ మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చింది. తన వ్యాపారాన్ని అప్పగిస్తే, ఏకంగా రూ. 25 లక్షల మేర కేడె సోదరులు కన్నం వేశారు. ఈ ఘటన వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో వెలుగు చూసింది. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన గంద్ర రాజేశ్వర రావు, చల్లూరులో 'నాగేంద్ర వైన్స్' నడుపుతున్నారు. 2024లో అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు కొమిరె అజయ్, కొమిరె అనిల్ను పనిలో చేర్చుకుని, షాపు లావాదేవీలన్నీ వారికే అప్పగించారు. గత రెండేళ్లుగా కలెక్షన్లలో తేడాలు వస్తుండటంతో యజమా నికి అనుమానం వచ్చి అకౌంటెంట్తో పూర్తి స్థాయిలో తనిఖీ చేయించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ. 25 లక్షల మేర నిధులు దుర్వినియోగమైనట్లు తేలింది. యజమాని నిలదీయగా నిందితులు తమ తప్పును ఒప్పేసుకు న్నారు. రూ. 20 లక్షలను తమ వ్యక్తిగత అవసరాలకు, విలాసాలకు వాడు కున్నారు. మిగిలిన రూ. 5 లక్షలను తమ మామ (పెద్దపల్లికి చెందిన గడ్డం పర్శరాములు)కి ఇచ్చి ప్లాట్ కొన్నట్లు వెల్లడించారు. తీరా సమయం ముగిశాక మాట మార్చారు. డబ్బులు అడిగినందుకు యజమాని రాజేశ్వర రావును చంపుతామని బెదిరించారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కొమిరె అజయ్, కొమిరె అనిల్, గడ్డం పర్శరాములుపై చీటింగ్, నమ్మకద్రోహం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# క్రీడా, కలోత్సవాలతో సందడిగా శ్రీ చైతన్య...

**- అలరించిన "కాలేజీ కుర్రోళ్ళు"**

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ముద్దసాని లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రీడా, కలోత్సవాల ముగింపు వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ రాజు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. వారం రోజులుగా సాగిన క్రికెట్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, త్రో బాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ వంటి పోటీలతో కళాశాల ప్రాంగణమంతా క్రీడా ఉత్సాహం ఉరకలేసింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ..చదువుతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. ఓటమిని గెలుపుకు సోపానంగా మార్చుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో "కాలేజీ కుర్రోళ్ళు" చిత్ర యూనిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డైరెక్టర్ కోనేటి శ్రీను, హీరో సిద్ధార్థ్, హీరోయిన్ నిత్య, ప్రొడ్యూసర్ ఎన్. చందు, హాస్యనటుడు ఆర్ఎస్ నంద పాల్గొని చిత్ర ట్రైలర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినిమాలోని సన్నివేశాల్లో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల



ప్రాంగణం అద్భుతంగా ఆకర్షణీయంగా నిలిచిందని కొనియాడారు. చిత్ర బృందం రాకతో విద్యార్థుల కేరింతలు, ఉత్సాహంతో కళాశాల సందడిగా మారింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను చైర్మన్ రమేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో " కాలేజీ కుర్రోళ్ళు " అనే మూవీని డైరెక్టర్ కోనేటి శ్రీను, సిద్ధార్థ, హీరోయిన్ నిత్య, ప్రొడ్యూసర్ ఎన్ చందు, మరియు హాస్యనటుడు ఆర్ఎస్ నంద తో ట్రైలర్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా కేరింతలు కొడుతూ తిలకించారు. వీరు ప్రొడ్యూస్ చేసిన మూవీలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల తిమ్మాపూర్ అద్భుతంగా ఆకర్షణగా నిలిచింది అన్నారు. కార్యక్రమ నిర్వాహకులకు కళాశాల చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శశికాంత్, హెచ్వోడి డాక్టర్ ఎం శ్రీరామ్ చంద్, హెచ్ వై డి డాక్టర్ ఎస్ నరేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జి వెంకటేశ్వర్లు, పాలనాధికారి పారవెల్ల రామారావు, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, విభాగాధిపతులు అధ్యాపకులు మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జయన్న ఫౌండేషన్ ఉదారత

## - పదవ తరగతి విద్యార్థులకు చేయూత

**సూర్య, హుజురాబాద్**

నేటి యాంత్రిక యుగంలో మానవ సంబంధాలు కరువైన తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే నిరుపేద పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించాలని పరీక్షకు వెళ్లడానికి రవాణా ఖర్చులు, అభ్యాస దీపికలు, పరీక్ష ప్యాడులు, ఇతర సామాగ్రి ఇవ్వడమే కాక వారికి కౌన్సిలింగ్ కూడా ఇప్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి జయన్న ఫౌండేషన్ ఉదారత చాటుకుంది. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలో హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక చేయూత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి గుడిపాటి సరితలు మండలంలోని 291 మంది విద్యార్థులకు పరీక్షలకు వెళ్లడానికి 700 రూపాయలు, పరీక్ష ప్యాడ్, అభ్యాస దీపికలు, ఇతర పరీక్ష సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హుజురాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు చేయూతనివ్వడానికి జయన్న ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ముందుకు వచ్చిన ఫౌండేషన్ అభిలాష అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్న ఫౌండేషన్ మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనంలో అనుభవించిన కష్టాలను ప్రస్తుత తరుణంలో మరి బీద విద్యార్థి అనుభవించకూడదనే ఉద్దేశంతో తన ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయుతనివ్వాలని సంకల్పించామని అన్నారు. విద్యపై ఖర్చు చేయడం ఖర్చుగా భావించరాదని, అది పిల్లల భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. గత ఏడాది సైతం హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించాలని, అదే విధంగా ఈ ఏడాది కూడా ముందుకు వచ్చానని అన్నారు. కేవలం కార్పొరేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకే అన్ని రంగాల్లో సేవలు అందుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అలాంటి మెరుగైన సేవలందించాలనే ఉద్దేశంతో ఖర్చు కోసం కాకుండా విద్యార్థుల మేలు కోసం ఈ పని చేస్తున్నానని అన్నారు. ఆయన సతీమణి గుడిపాటి సరిత మాట్లాడుతూ... పేద ప్రజలకు సేవ చేయాలనే తన భర్త జైపాల్ రెడ్డి సంకల్పంని తాను కూడా బలపరుస్తూ ఆయన వెంట సేవ చేయడానికి వస్తున్నానని అన్నారు. ప్రతి ఏడాది పదవ తరగతి విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా మండలంలోని వృద్ధులందరికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరిపించామని అన్నారు. ఇంతే కాకుండా ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం, సింగాపూర్‌లో దళిత కాలనీలో మంచినీటి సౌకర్యం కల్పించామని అన్నారు. వైద్య అవసరాల నిమిత్తం ఉచితంగా అంబులెన్స్ ను పంపిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికావద్దని, లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయం చేస్తూనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బొరగాల తిరుమల, డిఎం శోభారాణి, సమ్మిరెడ్డి, అనురాధ, ఖైరున్నీసా, ప్రదీప్, చెల్మల సంజీవ రెడ్డి, పరాంకుశం వెంకటేశ్వర స్వామి, చిరంజీవి, విశ్రాంత జిహెచ్‌ఎం వేల్పుల రత్నం, విశ్రాంత టీచర్ పలకల ఈశ్వర్ రెడ్డి, కౌన్సెలర్ ఖాళీక్ హుస్సేన్, స్వామి రావు, మారుతి ప్రసాద్, మాధవ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హిమ్మత్‌నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

**సూర్య, వీణవంక**



వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహం తీర్చేందుకు వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ తన సొంత ఖర్చులతో గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఈ చలివేంద్రాన్ని ఎస్ఐ ఆవుల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. "మానవ సేవయే మాధవ సేవ" అనే సంకల్పంతో సర్పంచ్ శ్రీకాంత్ ముందుకు రావడం అభినందనీయమని ఎస్ఐ తిరుపతి కొనియాడారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అటుగా వెళ్లే వాహనదారులకు, బాటసారులకు, స్థానిక మహిళలకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని ఇతర నాయకులు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఎండల దృష్ట్యా ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు వెంకన్న, రమేష్, రవీందర్, స్వప్న, నవ్య, రమ, వినోద, మాజీ ఎంపీటీసీ నల్ల మమత-తిరుపతి రెడ్డి,నాయకులు లకోట వెంకన్న,సదాశివరెడ్డి, సంపత్,శ్రీనివాస్,కుమార్, మహేందర్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పశువులకు ఉచితంగా గాలికుంటూ టీకాలు

**సూర్య, గంగాధర**



రంగరావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పశు వైద్య అధికారులుపశువులకు గాలికుంటూ ఉచిత టీకాలు పశువులకు వ్యాధులు రాకుండా వేసినట్లు గ్రామ సర్పంచ్ దాసరి శంకరయ్య తెలిపారు. పశువులు రోగాల బారిన పడకుండా పశువులు ఉన్న ప్రతి ఒక్కరు టీకాలు వేయించుకొని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి దేవ బహదూర్ రెడ్డి వైద్యాధికారులు అటెండర్లు, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ పట్నాలకు హాజరైన వీర్ల వెంకటేశ్వరరావు

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం వెలిచాల గ్రామంలో అత్యంత వైభవముగా జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు సిద్ధోగం (పట్నాల) సందర్భంగా గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వారి గృహాలకు వెళ్లి నివాసంలో వారు ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు.. అనంతరం ఎల్లమ్మ ఆలయంకి వెళ్లి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వీర్ల సంజీవరావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గాలిపల్లిలో 'పది' విద్యార్థులకు పెన్స్, ప్యాడ్స్, స్పోర్ట్స్ డ్రెస్సుల వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి (32)మంది విద్యార్థిని,విద్యార్థులకు పెన్స్, ప్యాడ్స్, స్కేల్స్‌తో పాటు పాఠశాలకు రూ.15 వేల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను గాలిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అతని కుమారుడు సింగిరెడ్డి భరత్ రెడ్డి జ్ఞాపకార్థం బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని ఆధ్వర్యంలో వితరణ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పెన్స్, ప్యాడ్స్, స్కేల్స్, పాఠశాలకు స్పోర్ట్స్ డ్రెస్సుల వితరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.రాబోవు రోజుల్లో మీలాంటి దాతల వలన విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణిస్తారని తెలిపారు.విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, స్పోర్ట్స్ ఇంచార్జ్,సీనియర్ క్రీడాకారులు కేశవేని శ్రీనివాస్, అరుకుటి తిరుపతి, అజయ్ రెడ్డి, సాయికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

## - కూలీల పొట్టగొట్టొద్దు "మాతంగి శంకర్"

**సూర్య, తిమ్మాపూర్**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు రోజువారీ వేతనాన్ని 800 రూపాయలకు పెంచాలని, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆలిండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సుంకరి సంపత్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భానుడి భగభగలకు కూలీలు అల్లాడుతున్నా, అధికారులు కనీసం తాగునీరు, చలువ పందళ్ల ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. వడదెబ్బ తగిలితే అత్యవసరంగా అందించాల్సిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో లేవని మండిపడ్డారు. గత పదేళ్లుగా గడ్డపారలు, పారలు, తట్టలు వంటి పనిముట్లు ఇవ్వడం లేదని, కూలీలే సొంతంగా తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎనిమిది వారాలుగా వేతనాలు బకాయి జిల్లావ్యాప్తంగా గత ఎనిమిది వారాలుగా పనిచేసిన కూలీలకు వేతనాలు చెల్లించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతన బకాయిల విషయంలో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని, కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోదీ సర్కార్ కుట్ర చేస్తోందని శంకర్ విమర్శించారు. పాత చట్టాన్ని రద్దు చేసి కొత్తగా తీసుకువచ్చిన విధానాల ద్వారా కూలీల సంక్షేమాన్ని తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో 90 శాతం నిధులు ఇచ్చిన కేంద్రం, ఇప్పుడు 60 శాతానికి కోత విధించిందని దుయ్యబట్టారు. పేదలకు ఉపాధి కల్పించే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటోందని, ఈ మోసాన్ని ఎండగడుతూ రానున్న రోజుల్లో గ్రామగ్రామాన కార్మికులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# స్వప్న స్వదేశ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం...

**సూర్య, బోయినపల్లి**



మండలం రామన్నపేట గ్రామంలో స్వప్న స్వదేశ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. దీనిలో భాగంగా మొదటి బ్యాచ్‌లో 20 మంది మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ స్వప్నరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామ సర్పంచ్ కవిత వెంకట్ రెడ్డి, స్తంభంపల్లి సర్పంచ్ బొంగని అశోక్, వర్దవెల్లి సర్పంచ్ చల్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామీణ మహిళల కోసం ఉచిత శిక్షణ అందిస్తున్న సంస్థ నిర్వాహకురాలు స్వప్నరావు ని అభినందిస్తూ ఈ మంచి అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ తీసుకోబోతున్న మహిళలకు యూనిఫామ్, టూల్ కిట్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తో పాటు మాజీ ఉప సర్పంచ్‌లు రాములు, భూమయ్య, సుధాకర్ రెడ్డి, అనీల్ రెడ్డి, మెరుపుల మహేష్, సతీష్, వేణు, కె మహేష్, కిషన్, నాగార్జున్,సురేష్, శ్రీను, అనీల్ మరియు సంస్థ వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

# "అనాథ వృద్ధుల"కు దుప్పట్లు పంపిణీ చేసిన "నవోదయ విద్యాలయం"

- "అనాథలకు" ప్రతి ఒక్కరు సహాయం అందించండి
- నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి

**సూర్య, రామడుగు**




పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండి కరీంనగర్ వారు బుధవారం రామడుగు మండలం వెలిచాల గ్రామంలో ఉన్న స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. అనంతరం నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అనాథ వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో అనాథ వృద్ధులను ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి, టీఎంకే రాయుడు, కె శ్రీనివాసు, స్పందన ఆశ్రమ నిర్వాహకులు, మంచికట్ల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంకర తేలిన రోడ్డుపై ప్రమాదాలు.

## - అవస్థలు పడుతున్న ప్రయాణికులు.పట్టించుకోని అధికారులు.

## - ముదిమాణిక్యం నుండి గునుకులపల్లె వరకు నరకంగా మారిన రోడ్డు.

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి అరకాలపల్లె మీదిగా గునుకులపల్లె గ్రామ ప్రధాన రహదారికి వెళ్లే రెండు కిలోమీటర్ల దూరం తారురోడ్డుపై కంకరతేలి పెద్ద పెద్ద గుంతలు పడటంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం సాగించాలంటే నరకయాతన పడాల్సివస్తుందని పలుగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.కంకర,గుంతలరోడ్డపై ప్రయాణం సాగిస్తుండటంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడిపోవడం తోపాటు వాహనాలు చెడిపోతున్నట్లు సామాజిక సేవకుడు జేరిపోతుల రాజు(జెపిఆర్),ముంజ వెంకన్న, బోయిని బిక్షపతిలు తెలిపారు.ఎన్నో ఏండ్ల కింద నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా ప్రమాదకరంగా మారిందని రాష్ట్ర రవాణా బీసీ



సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలని జేరుపోతుల రాజు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కంకర రాళ్లు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు వెళ్ళినప్పుడు కంకర రోడ్లపై నుండి



దుమ్ము ధూళి లేచి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రయాణికులు ఈ రోడ్డుగుంట వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని రాజు విజ్ఞప్తి చేశారు.

---

## గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి

**సూర్య వెల్లటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావుపేట గ్రామంలో రూ.22.50 లక్షల వ్యయంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం ప్రారంభించారు.అంతకుముందు గ్రామ సర్పంచ్ కూస లక్ష్మణ్,పంచాయతీ పాలకవర్గం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా పలువురు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి అడ్లూరి కి విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస లక్ష్మణ్,ఇంచార్జి ఎంపిడిఓ నరేష్ కుమార్, ఎంపీవో కృపాకర్,పంచాయతీ సెక్రెటరీ కవిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గూండాటి గోపిక-జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, రామ్మోహన్ రావు, మద్దుల గోపాల్ రెడ్డి, మెరుగు మురళీ గౌడ్,సర్పంచ్ బిళ్లకూరి తిరుపతి,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 10వ తరగతి వీడ్కోలు సమావేశం

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ 10వ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించి పాఠశాలను మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని తీసుకువస్తామని, మాకు పాఠశాలలోనీ ఉపాధ్యాయు లందరూ చాలా చక్కగా వారి వారి సబ్జెక్టులలో బోధన చేయడం జరిగిందని, రానున్నటువంటి 10 వ తరగతి పరీక్షల్లో చక్కటి ప్రతిభను సాధిస్తామని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజీమ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో చక్కగా పరీక్షలు రాస్తూ మన పాఠశాలను మండలంలో, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలపాలని, ప్రతి ఒక్క విద్యార్థి మంచి ర్యాంకు సాధించాలని అన్నారు. విద్యార్థుల ందరూ చాలా చక్కగా పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలతో చాలా సంతోషంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజీమ్, ఉపాధ్యా యులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, లావణ్య, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, వనిత, తిరుమల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా 'బోన్ వెయాజ్ డే'

**- ఉపాధ్యాయులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థల కు చెందిన పదవ తరగతి విద్యార్థులకు బుధవారం 'బోన్ వెయాజ్ డే' (ఫేర్వెల్ డే) కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బృందావన్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వీరికి ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి (ఎం.కె.టి.ఎస్), సత్యనారాయణ (అడ్డగుంటపల్లి), సిరాజ్ బేగ్ (ఎన్టీపీసీ), శైలజ (అయాన్), అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ స్వాగతం పలికారు. అనంతరం దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఎంతో ప్రత్యేకమని, ఈ వేడుక విద్యార్థులకు పాఠశాల జీవితం లోని మధుర స్మృతులను గుర్తు చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు.

## గల్ఫ్ ఏజెంట్ల మాయా 'బజార్'

**- విదేశీ ఆశ చూపి..నిలువు దోపిడీ..**

**- కటకటాలపాలైన ఇద్దరు కిలాడీ ఏజెంట్లు!**

**- వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం**

**సూర్య, వేములవాడ:**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన గుగులోతు రవిని అల్మీరియా దేశం పంపిస్తామని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. వివరాలు ప్రకారం నూకలమర్రి గ్రామానికి చెందిన వ్యక్తిని అల్మీరియా దేశం పంపిస్తామని జగిత్యాల జిల్లా కి చెందిన శ్రీకృష్ణ ట్రావెల్స్ కి చెందిన దండుగుల మల్లేశం, పల్లపు నాంపెల్లి అనే ఇద్దరు వ్యక్తులు రవి వద్ద నుండి మూడు లక్షల రూపాయలు తీసుకొని, అక్కడ చేయాల్సిన పని కాకుండా వేరే పనిలో చేర్పించారు. మోసపోయానని గ్రహించిన రవి ఇండియాకి వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మోసం చేశారని నిర్ధారించి, అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వై. సునీల్ రావు నియామకం

**సూర్య కరీంనగర్**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వై సునీల్ రావు ను నియమిస్తూ పార్టీ అధిష్టానం బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువర్చింది. ఈ మేరకు బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ మాజీ మేయర్ అయిన సునీల్ రావు ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ గా ఎన్నికయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుతో పాటు తనకు అన్నివేళలా అండదండలు అందిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ అభ్యున్నతికి తనదైన శైలిలో కృషి చేస్తూనే నాయకులను కార్యకర్తలు కలుపుకొని ముందుకు సాగుతాననే విశ్వాసాన్ని సునీల్ రావు వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్తూనే.. తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన తనదైన పోరాటాన్ని కొనసాగిస్తానని.. బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ప్రవీణ్ రావు ఇతర నాయకులందరి సహకారంతో పార్టీలో ఒక సైనికుడిగా పని చేస్తానని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జంతువులపై ప్రయోగాలు - నియంత్రణ చర్యలపై "వాగేశ్వరి"లో చర్చ

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఈ నెల 12, 13 తేదీలలో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు."కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సూపర్‌విజన్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ ఆన్ యానిమల్స్" ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశోధనల్లో భాగంగా జంతువులపై చేసే ప్రయో గాలు, వాటి నిర్వహణ పద్ధతులు మరియు పాటించాల్సిన నియంత్రణ చర్యలపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాతీయ సదస్సులో ఎండి ఫార్మాకాలజీ, ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా-డి తో పాటు అనుబంధ శాస్త్రాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, మెంబర్లు వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా... ఏదయ్యా.... యూరియా దొరకక అన్నదాత ఆగ్రహం..

**- ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో యూరియా బస్తాల పై పెట్రోల్ పోసిన గ్రామ రైతులు...**

**- గూడెం గ్రామానికి కాదని గంభీరావుపేట మండలానికి చెందిన రైతులకు యూరియా ఎలా ఇస్తారని వాగ్వివాదం..**

**సూర్య, ముస్తాబాద్**

గంభీరావుపేట మండలానికి చెందిన కొందరు రైతులు ముస్తాబాద్ మండ లం పోతుగల్ సొసైటీలో బుధవారం ఉదయం ఫర్టిలైజర్ యాప్‌లో యూరి యా బుక్ చేసుకున్నారు. యూరియా బుక్ చేసుకున్న రైతులు పోతుగల్ కు వెళ్తే ఇక్కడ లేదని ఆవునూరు గూడెం వెళ్లాలని చెప్పడంతో గూడెం సొసైటీ కి వెళ్లడంతో మా గ్రామానికి కాదని గంభీరావుపేట మండలానికి చెందిన రైతులకు యూరియా ఎలా ఇస్తారని రైతులు తీసుకున్న యూరియా బస్తాల పై పెట్రోల్ పోశారు.నిప్పంటిస్తామని వాగ్వివాదానికి దిగారు. సుమారు గంటపాటు రైతుల ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులకు సమా చారం ఇవ్వడంతో. పోలీసులు అక్కడికి చేరుకొని రైతులను శాంతింప చేసి బుక్ చేసుకున్న రైతులకు యూరియా అందించారు. ఈ సంఘటనను బట్టి రైతులు యూరియా కోసం ఎంత అవస్థలు పడుతున్నారో అర్థం చేసుకోవ చ్చు. యాప్లలో కాకుండా రైతులకు నేరుగా అందించాలని రైతులు కోరుతున్నారు.

## నియోజకవర్గంలో పుష్కర ఘాట్ల మరమ్మత్తులు, నూతన పుష్కర ఘాట్ల ఏర్పాటు చేయండి.

**- మంత్రి ని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల:**

జగిత్యాల నియోజకవర్గం లో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజల సౌకర్యార్థం నూతన పుష్కర ఘాట్ల మంజూరు, ఉన్న పుష్కర ఘాట్ల మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. .జగిత్యాల నియోజకవర్గం లోని బోర్నపల్లి, కమ్మునూరు గ్రామాలలోని పుష్కరఘాట్ల మరమ్మతులు అలాగే రంగసాగర్, మంగేల, చిత్రవేణి గుడెం, రేకులపల్లి, చిన్న కొల్వాయి లో నూతన పుష్కర ఘాట్ల ను మంజూరు ఇప్పించాలని మంత్రి ని కోరారు.

# ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం రాజీనామా

## - మద్దీ ఎల్లయ్య వైఖరికి నిరసనగా నిర్ణయం - యూనియన్‌లో ఆర్థిక పారదర్శకత లేదని ఆరోపణలు

సూర్య-గోదావరిఖని:
సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న సిపిఐ పార్టీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రామగుండం ఏరియా-1 బ్రాంచ్ కార్యదర్శి పదవికి ఆరెల్లి పోషం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తన నిర్ణయాన్ని వెల్లడించారు. కార్మిక నాయకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన పోషం 2018లో టీబీజీకేఎస్ నుంచి బయటకు వచ్చి ఏఐటీయూసీలో చేరి కార్మికుల హక్కుల సాధన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. అయితే బ్రాంచ్ కార్యదర్శి హోదాలో తనకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకుండా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మద్దీ ఎల్లయ్య అడుగడుగునా అవమానించే విధంగా వ్యవహరిస్తూ వచ్చారని పోశం ఆరోపించారు. ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో తనకు కనీస ప్రాతినిధ్యం కూడా ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారని, బ్రాంచ్ కార్యదర్శిగా తనకు తగిన మర్యాద ఇవ్వకుండా చేయడం బాధాకరమని పేర్కొన్నారు. అంతే కాకుండా యూనియన్‌లో ఆర్థిక వ్యవహారాలపై పారదర్శకత లేదని పోషం ఆరోపించారు. లక్షల రూపాయల సభ్యత్వ ఫీజులు, విరాళాలకు సరైన లెక్కలు లేవని, వాటిపై ఎలాంటి ఆడిటింగ్ జరిగిన దాఖలాలు కూడా కనిపించడం లేదని అన్నారు. ఫైనాన్స్ కమిటీని బలవంతంగా ఏర్పాటు చేసినప్పటికీ అది సక్రమంగా



పనిచేయడం లేదని ఆరోపించారు. యూనియన్ లో నెలకొన్న ఏకపక్ష ధోరణి, ప్రజాస్వామ్య విరుద్ధ పోకడలకు నిరసనగా బ్రాంచ్ కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆరెల్లి పోషం ప్రకటించారు. తాను ఏఐటీయూసీ నుండి బయటికి వచ్చినప్పటికీ కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఎప్పటికీ పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శిగా తనపై విశ్వాసం ఉంచి సహకరించిన కార్మికులకు, నాయకులకు, సహచరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

## - ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్

సూర్య, సెంటినరీ కాలనీ
విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు కలిగి ఉండి కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో



తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సందేశం ఇచ్చారు. పదవ తరగతి విద్యార్థులు విద్యార్థి దశ జీవితంలో చాలా కీలకమైందని, ఈ దశలోనే ప్రతి విద్యార్థికి ఒక స్పష్టమైన వైఖరి కలిగి ఉండాలని, ఒక ఉన్నతమైన ఆశయం కూడా కలిగి ఉండాలని, ఆ ఆశయ సాధన కోసం మంచి ప్రణాళిక రచించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శాస్త్ర సాంకేతికత బాగా అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని , అదే సమయంలో టెక్నాలజీని కొంతమేరకు మాత్రమే వినియోగించాలని, మంచి కోసం మాత్రమే వాడాలని అన్నారు. ఈ పాఠశాలలో ఎంతో అంకితభావాలు గల ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాఠశాల హెచ్ఎం శైలజ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంథని చంటి, ఉప సర్పంచ్ రేణుక, మండల విద్యాధికారి కొమురయ్య, ఏపీసీ చైర్ పర్సన్ చంద్రకళ, వార్డు సభ్యులు శ్రీనివాస్, కిరణ్, ఉపాధ్యాయ బృందం రామ్ కిషన్ రావు, పద్మజ, శ్రీనివాస్ సంపత్ కుమార్, గీతారాణి, మంగ శ్రీదేవి , స్వరూప, పిటి శ్రీనివాస్, రాజ కొమురయ్య పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓ ల యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరి

## - డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస



సూర్య, సెంటినరీ కాలనీ
కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్(ఎస్ ఐఆర్) యాప్‌లో ఓటర్ల మ్యాపింగ్ తప్పనిసరని రామగిరి డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో బుధవారం ఎస్ఐఆర్ యాప్ పై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. రామగిరి మండలంలో 15 గ్రామ పంచాయితీలలో 42 మంది బిఎల్ఓ లు పనిచేస్తున్నారని ఆమె తెలిపారు. బీహార్, ఉత్తరప్రదేశ్ లో ఈ యాప్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ జరిగిందన్నారు. 2002 సంవత్సరం తర్వాత ఓటర్ల లిస్ట్ లో ఉన్న వారిని గుర్తించి స్థానికంగా ఉంటే మ్యాపింగ్ చేయాలని సూచించారు. స్థానిక గ్రామాల్లో కోడళ్ళుగా వచ్చిన వారి ఓటు ఉంటే వారి తల్లిదండ్రుల గ్రామంలో ఎపిక్ నెంబర్ ఉంటే చూసి మ్యాపింగ్ చేయాలన్నారు. త్వరలో ఈ యాప్ క్లోజ్ అయితే ఇబ్బందులు ఏర్పడుతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని బిఎల్ఓ లు త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జీపీఓ పెరుక వెంకటేశ్వర్లు, రికార్డ్ అసిస్టెంట్ వరలక్ష్మి, బిఎల్ఓ లు కొండపర్తి శ్రీనివాస్, గడ్డం సునీత, పంజా శాంత, అంగురి విజయలక్ష్మి, మేడ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి, పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి.

సూర్య, సెంటినరీ కాలనీ
కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయినట్లు మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ బుధవారం తెలిపారు. మొత్తం 169 విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు కొనసాగుతాయని తెలిపారు. ఇక్కడ



కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల 61 మంది విద్యార్థులు, రొంపి కుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు 71 మంది, జూలపల్లి 24 మంది విద్యార్థులు, పెద్దపల్లి మండలం రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల 13 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షా కి లకు గాను ఏడు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరీక్ష కేంద్రానికి ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు ఈ.ఓదెలు చీఫ్ సూపరిండెంట్ గా వ్యవహరిస్తారు. అలాగే ముత్తారం మండలం పోతారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు జక్కని శ్రీనివాస్ డిపార్టెంటల్ అధికారిగా వ్యవహరించ నున్నారు. ఆయా గదుల్లో విద్యార్థుల రూల్ నెంబర్లు గురువారం వేణు ఉన్నారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు కోసం కార్మిక సంఘాలన్నీ సమ్మె చేపట్టాలి

సూర్య, సెంటినరీ కాలనీ
సింగరేణి కంపెనీలో కార్మికుల హక్కు అయిన మెడికల్ బోర్డు కోసం కార్మిక సంఘాలన్నీ సింగరేణి యాజమాన్యానికి నిరసనగా సమ్మె చేపట్టాలని బీజేపీ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మలుమూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో గత



కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం బాధాకరమని, కార్మికులందరూ అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కు అప్లికేషన్ పెట్టుకొని నెలలు గడుస్తున్న కూడా ఇప్పటివరకు మెడికల్ బోర్డు నిర్వహిం చకపోవడం సింగరేణి యాజమాన్యం నియంత పోకడలకు నిదర్శనవ న్నారు. కార్మిక సంఘాలన్నీ కలిసి చిన్న చిన్న సమస్యలకు పోరాటం చేయడం కాదు మెడికల్ బోర్డు కోసం సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కుల కోసం సమ్మె చేయాలని కోరారు, రెండు సంవత్సరాల కాలపరిమితి కారుణ్య నియామకం కోసం సింగరేణి ఏర్పాటు చేయడం సరైందని కాదని, ఒక్కరోజు ఉన్న కూడా మెడికల్ అన్ ఫిట్ అయితే కారుణ్య నియామకం ఉద్యోగం ఇవ్వాలని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్మిక హక్కులను కాలరాస్తుంటే గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు చోద్యం చూస్తూ ఉన్నాయని, కార్మికుల మీద కపట ప్రేమలు కురిపిస్తున్నారన్నారు. మెడికల్ బోర్డు విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# విశ్రాంత ఉద్యోగస్తుని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

## - ఎస్సై రమాకాంత్

సూర్య, బోయినపల్లి
మండలానికి చెందిన ఒక విశ్రాంత ఉద్యోగస్తుని ఒద్యారం గ్రామంలోని వేంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న సాయి తరుణ్ తండ్రి శ్రీనివాస్ అనే వ్యక్తి తిరుపతి దర్శనం, ట్రైన్ టిక్కెట్లు బుక్ చేస్తానని ఫోన్ ద్వారా నమ్మబలికి మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. పిర్యాదుదారుడిని నమ్మబలికి, అతని ఫోన్ నుండి



దఫాదఫాలుగా మొత్తం రూ.18,46,885/- రూపాయలను ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామానికి చెందిన దామర హరీష్ నంబర్‌కు ట్రాన్స్ఫర్ చేయించుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై పిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమాకాంత్ తెలిపారు.

# రైతు మహా గర్జనకు హరీశ్ రావు ఆహ్వానం

సూర్య, హుజూరాబాద్
అన్నదాతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఓసి ల కార్పొరేషన్ లకు పాలకమండళ్ళు ఏర్పాటు చేసి 3వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 న ఓసి



ఐకాస, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష మందితో కరీంనగర్‌లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సమరభేరికి రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీరు హరీశ్ రావుని బుధవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకులతో కలిసి రైతు మహాగర్జన ఏర్పాట్ల గురించి హరీశ్ రావుకు వివరించి సమావేశానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రం రామారావు అందజేశారు. సభకు తమ సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు తాను స్వయంగా సభకు హాజరవుతానని హరీశ్ రావు ప్రకటించి రైతు మహాగర్జన సమర భేరి సభ పోస్టర్ ను రామారావు తో కలిసి హరీశ్ రావు ఆవిష్కరించారు.

# పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## - జిల్లా పశువైద్యాధికారి ప్రకాష్

సూర్య, వెల్గటూర్
పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ప్రకాష్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్



మండలం స్తంభంపల్లి గ్రామంలో సర్పంచ్ భూపల్లి రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీప్రియ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.ప్రకాష్ మాట్లాడారు. పాడి రైతుల ఆర్థికాభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాడం జరిగిందన్నారు.పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.అంతకుముందు గ్రామంలో 72ఆవులకు,41గేదలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపల్లి రాజయ్య(జాన్),ఉపసర్పంచ్ యాగాండ్ల గంగయ్య,పశువైద్యాధికారి శ్రీప్రియ, సిబ్బంది సంధ్య,నాగరాజు,నారాయణ, రాంకుమార్, చంద్రయ్య, అంజి,పాడి రైతులు అన్నవేణి స్వామి,రమేష్,మహేష్, రాజు,స్వామి పాల్గొన్నారు.

# ఎలిగేడు లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

సూర్య - ఎలిగేడు
ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలిగేడు లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు



వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని, భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని మార్గదర్శనం చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగ్ర దేవేందర్ రావు, గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజం నరేష్, వార్డ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రేఖ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# చెస్ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచన శక్తి పెరుగుతుంది.

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

నేటి యుగం లో విద్యార్థులు సోషల్ మీడియా,మొబైల్ కు బానిస అవుతున్నారని చెస్ ఆడడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచన శక్తి పెరుగుతుందని, దీనివల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా నిర్దేశించుకున్న లక్ష్యాలకు చేరేలా విద్యార్థులు ఎదుగుతారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. చెస్ నెట్వర్క్ ఆద్వర్యం లో జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చెస్ బోర్డు లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెస్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచన శక్తి ,ఏకాగ్రత పెరుగుతుందన్నారు. నేటి యుగం లో విద్యార్థులు సోషల్



మీడియా,మొబైల్ కు బానిస అవుతున్నారు అని చెస్ ,క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని తెలిపారు. నేటి ప్రపంచంలో మీడియా ను సోషల్ మీడియా డామినేషన్ చేసే స్థితికి వచ్చింది అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన,మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. చదువు తో పాటు క్రీడలు ముఖ్యమని, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహించాలి అన్నారు. విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ మంచి కార్యక్రమం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ ,ప్రిన్సిపాల్ చంద్ర కళ, పి ఆర్ టి యు అధ్యక్షులు ఆనంద్ రావు,అమర్నాథ్ రెడ్డి,చెస్ నెట్వర్క్ ఫౌండర్ సుధీర్,గ్రేటర్ అట్లంట తెలంగాణ సొసైటీ అధ్యక్షుడు గంద్ర వెంకటరమణ రావు,కో ఆర్డినేటర్ సురేష్,వేణు గోపాల్ రావు,కొలగాని సత్యం,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, రిటైర్డ్ ఏం ఈ ఓ నారాయణ,రహీమ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రంగపేట మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు తల్లి అనసూర్య దేవి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం సారంగాపూర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగు కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్,మాజీ సర్పంచ్ బైరి మల్లేష్ యాదవ్,మ్యకల జలంధర్, ఓడ్నాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంకు స్పందన...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలం లోని రాగినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం ను సర్పంచ్ సోమ కుమార్ తో పాటు పాలక వర్గం, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్ ల కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆరు విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధి నిపుణులు, పిల్లల వైద్యులు, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు, దంత వైద్యులు, కంటి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఈ మెగా వైద్య శిబిరం కు స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన లో ప్రగతి ప్రణాళిక లో గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. శ్రావణ్, అన్ని విభాగాల డాక్టర్లు, బట్టు విజయ్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఉన్నారు

## ఈనెల 15న హమాలీల మహాగర్జన

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈనెల 15న హన్మకొండలో జరిగే హమాలీ మహాగర్జన సభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ అన్నాడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మందికిపైగా హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు హమాలీల పాత్ర కీలకమైందని అన్నారు.పెస్టిసైడ్స్ గోదాములు, సిమెంట్ గోదాములు,ధాన్యం సేకరణ కేంద్రాలలో వేలాదిమంది హమాలీ కార్మికులు పనిచేస్తున్న వారికి పనికి తగ్గ వేతనం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ఈనెల 15న హనుమకొండలో జరిగే హమాలి మహాగర్జన సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా బాధ్యులు జంగా సంపత్ యాదవ్,కరీంనగర్ జిల్లా బాధ్యులు కొమ్ము మధుకర్,పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి కామ భూమయ్య, సిరిసిల్ల బాధ్యులు ఎడ్ల విశాన్,సిరిసిల్ల హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు నగునూరి భాను,ఉపాధ్యక్షులు కులిపురం రమేష్,కోశాధికారి గడ్డి దేవయ్య, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, విద్యార్థులు డిసెంబర్ నెలలో జరిగిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలో సత్తా చాటారు.. పట్టణంలోని ఒకటి రెండు బ్రాంచ్ల విద్యార్థులు ఏడవ తరగతి విద్యార్థి వరుణ్ శివ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్, 6వ తరగతి విద్యార్థిని ఎం భార్గవి,5వ తరగతి విద్యార్థిని ప్రదీప్త మొదటి బహుమతిగా లెనోవా టాబ్ బహుమతులుగా గెలుపొందారు.విద్యార్థుల ఉత్తమ ప్రతిభను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం విద్యలో రాణించడంతోపాటు పోటీ పరీక్షల్లో కూడా నైపుణ్యత సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్స్ టీ .సచిన్, సారిక, చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, ఏ జీ ఎం రాజు, రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కరీంనగర్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ బి. శ్రీనివాస్, నిరోషా, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో వంటగదిని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక తెలంగాణలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రణాళిక బాగంగా బుధవారం ఎండపల్లి మండలంలోని గుల్లకోట మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధి హామీ లో భాగంగా నిర్మించిన 10 లక్షల రూపాయల వంటగదిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.

## టిడిపి ఎంపీల దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన చారిత్రాత్మక రోజును బ్లాక్ డేగా పేర్కొంటూ టిడిపి ఎంపీలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్లలోని చేనేత చౌక్ వద్ద టిడిపి ఎంపీల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ మహానాయకుడు కేసీఆర్ నాయకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది యువత ఆత్మత్యాగాలు,ప్రజల అఖండ పోరాట ఫలితంగా నే పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం కోట్లాది ప్రజల చిరకాల స్వప్నం సాకారమైన చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించే విధంగా టిడిపి ఎంపీలు పార్లమెంట్ వేదికగా విషం కక్కడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో ఉన్నట్లయితే తెలంగాణ గౌరవాన్ని కించపరిచేలా ఒక్క మాట మాట్లాడే ధైర్యం ఎవరికి ఉండేది కాదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్,ఎస్.కె అప్రోచ్,వడ్లూరి వేణు,ఎండి అజ్జు,విష్ణు,రాము,నవీన్,శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.

**- స్మశాన వాటిక లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్ లో గల సత్య హరిచంద్ర స్మశాన వాటిక లో రోటరీ, ఆపి, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమం,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఆపి, రోటరీ, రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం ఉన్నారు. హైదరాబాద్ లోని మహాప్రస్థానం స్మశాన వాటిక తరహాలో అత్యున్నత సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానన్నారు.పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు అరవ లక్ష్మీ, పద్మ సింగరావు, రాగుల ప్రదీప్, పిట్ట ధర్మరాజు, బొలుసాని శ్రీనివాస్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి, రెడ్ క్రాస్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,టివి సూర్యం,బోడ్ల జగదీష్, వేణుగోపాల్, నాయకులు సుధాకర్ రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది,ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మెహరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్.

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ ఖాన్ తనయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు మేహరాజ్ ఖాన్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పూర్తిగా ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కమాన్ పూర్, గుండారం, రొంపి కుంట, మస్జిద్ లో రంజాన్ రోజా ఉన్నవారికి పూర్తి నెల, ఇఫ్తార్ కొరకు పండ్లు ఫలాలు అందజేశారు. అలాగే గుండారం ముస్లిం యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మజీద్ లో ఇఫ్తార్ భోజనం ఏర్పాటు చేశారు. దీనికిగాను మంథని తహసీల్దార్ ఆరిపోద్దిన్ తమ వంతుగా సహాయం చేశారు. ఈ సందర్భంగా గుండారం మస్జిద్ యువకులు మెహరాజ్ ఖాన్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మతీన్ ఖాన్ , షేర్ ఖాన్, జలీల్, సయ్యద్ కలీం,చోటు, జాకీర్ గౌస్, షకీల్, ఎండి సద్దాం, షోయబ్, ముజాహిద్, అబ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయానికి కొత్త శోభ

**- రంగులు వేయిస్తున్న దాత కొంజర్ల వెంకటయ్య.**

**- పంచాయతీ ఆధ్వర్యంలో చలువ పందిళ్ళు ఏర్పాటు**

**సూర్య జూలపల్లి**



గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రబిందువైన పోచమ్మ తల్లి ఆలయానికి కొత్త అందాలు అద్దే కార్యక్రమం కొనసాగుతోంది. ఆలయ నిర్మాణ దాత, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేయించే పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ గోడలు పరిసరాలను శుభ్రపరచి ఆకర్షణీయంగా కనిపించేలా పసుపు రంగుతో అలంకరించే పనులు జరుగుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో కూడా అవసరమైన పనులు చేయడానికి తాను ముందుంటానని కొంజర్ల వెంకటయ్య పేర్కొన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్ ఉన్నారు.

# రంగనాయక సాగర్ 11/6 కాల్వ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

**- పెద్ద లింగాపూర్ రైతులు జల దీక్ష నెల రోజులుగా చేపట్టిన పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్**

సూర్య, ఇల్లంతకుంట

కాళేశ్వరం 11 వ ప్యాకేజి రంగనాయక సాగర్ 11/6 కాల్వ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని, రైతులు పెద్దలింగాపూర్ గ్రామంలో గత నెల రోజుల నుండి జలం కోసం దీక్ష చేపట్టిన పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. బుధవారం మండలం లోని పెద్ద లింగాపూర్ గ్రామ శివారులో గత నెల రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయనసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దు ఎడిచిన చోట ఎవుసం ఉండదు,రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలువదన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 11(ఆర్డీ3 ఎల్ఎం6) కాలువ పనులు పూర్తి చేయాలని



ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్, రామోజీపేట, తంగళ్లపల్లి మండలం నరసింహులపల్లి సహా 12 గ్రామాల రైతులు గత నెల రోజుల నుంచి దీక్షలో చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టు లేదన్నారు. నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ నేతలకు అలవాటుగా మారిపోయిందని, హామీలిచ్చుడే తప్ప నెరవేర్చడం లేదని విమర్శలు చేశారు. సిద్దిపేట జిల్లా లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుంచి ఇల్లంతకుంట మండలానికి నీరందించేందుకు చేపట్టిన ఎల్ఎం6 కెనాల్ నిర్మాణ పనులు చివరి దశలో నిలిచిపోయిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. సంవత్సరం క్రితం కెనాల్ పూర్తిచేయాలని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ సబ్ స్టేషన్ సమీపంలో రైతులు నిరాహార దీక్ష చేస్తే మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వచ్చి ఆరు నెలల్లో పూర్తిచేస్తానని హామీఇచ్చారని, ఏడాది గడిచినా తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. కిలోమీటరున్నర కాలువ కోసం రైతులు పోరాటం చేస్తుంటే మాట ఇచ్చిన ఎమ్మెల్యే, ముందుండి నడుస్తామన్న కాంగ్రెస్ నాయకులు ఎక్కడికిపోయారని ప్రశ్నించారు. సాగునీరు లేక ఏటా యాసంగిలో వందలాది



ఎకరాల వరి, మక్క పంటలు చేతి కొచ్చే దశలో ఎండిపోతున్నాయన్నారు. ఆర్థిక శాఖ నుంచి రైతులకు ఇవ్వాల్సిన రూ. 3. 20కోట్ల పరిహారం ఇవ్వ కుండా జాప్యం చేస్తున్నారని, రైతుల పట్ల ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా ఎల్ఎం 6 కెనాల్ పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు (సబ్బుల ~లయ్య) అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మరణించగా, ఆ కుటుంబాన్ని పరమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, తంగళ్ళపల్లి మండలాల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**- మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్.**

**-దాచారం హైస్కూల్లో వీడ్కోలు హంగామా.**

సూర్య, ఇల్లంతకుంట



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఇల్లంతకుంట విద్యాధికారి చెప్పాలా శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మండలం లోని దాచారం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి చెప్పాల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ఎంఈఓకు విద్యార్థులకు నృత్యాలను నేర్పించిన బోటిమీదివానిపల్లె సర్పంచ్ శ్రీవాణి సుమన్‌ను పాఠశాల ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. పది వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలకు నృత్యాలు చేస్తూ ఉర్రూతలు ఊగించారు. విద్యార్థులు వేసిన స్టెప్పులు చూపరులను హోరెత్తించాయి. దాచారం, బోటిమిధిపల్లి సర్పంచులు కుడుముల రేణుక నాగరాజు, శివాని సుమన్, ప్రధానోపాధ్యాయురాలు రాణీ, తుంకుంట నర్టటందర్ రెడ్డి, శ్రీను, దావిద్, శ్రీనివాస్, సురేష్, సంజీవ్, శ్రవణ్, విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, ఉపసర్పంచ్ అనిత విక్రమ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా సమాఖ్య భవనం భూమి పూజ

సూర్య, తంగళ్లపల్లి

మండలంలోని అంకు సాపూర్‌లో మహిళా సమాఖ్య భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా సర్పంచ్ అంచ శ్రీనివాస్ మాట్లాడుతూ...మహిళా సమైక్య భవనంతో మహిళలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. వార్డు సభ్యులు రేగుల రేఖ, సావనపల్లి బాలయ్య, సుకన్య, ముత్తయ్య, పర్ష రాములు మహిళలు పాల్గొన్నారు.

# 13న క్రీడల పాఠశాల్లో ప్రవేశానికి ఎంపికలు

సూర్య, బోయినిపల్లి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13న క్రీడల పాఠశాల్లో ప్రవేశానికి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రములో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2026-27 విద్యా సంవత్సరానికి హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హనుమ కొండలోని క్రీడా పాఠశాలో 4వ తరగతిలో అడ్మిషన్ల కోసం విద్యార్థులు 12వ తేదీలోపు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీని కోసం https://tgss.telangana.gov.in వెబ్ సైట్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 2017, సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.

# రంగుల జీవితాలను చీకటిమయంగా మార్చుకోవద్దు

**-ఎస్సై కొట్టే ప్రసాద్**

సూర్య, సెంటినరీ కాలనీ



విద్యార్థిని, విద్యార్థులు రంగుల జీవితాన్ని చీకటిమయంగా మార్చుకోవద్దని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఇల్లందుల విజయకుమార్ అధ్యక్షత వహించగా ఎస్సై కొట్టే ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చివరి మెట్టని ఇక్కడి నుండి మీరు ఉన్నత స్థాయికి వెళ్లే వారవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్‌లో బుద్ధిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఒక ఐఏఎస్ ఐపీఎస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. నేడు యువత పెడదారిన పడుతుందని చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని చీకటి మయంగా మార్చుకోవద్దని పేర్కొన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్లో తమ గురి ఒకదానిపై పెట్టి విజయం సాధించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శంకర్, గసిగంటి రమేష్, సతీష్, భరత్, రాజనర్సు, రేణుక, రజని వందన, స్రవంతి, మీనా, శ్రీనివాస్, ఈశ్వర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పుష్కర ఘాట్ల మంజూరు

**- మరమ్మత్తుల కోసం మంత్రికి ఎమ్మెల్యే వినతి**

సూర్య, రాయికల్

జగిత్యాల నియోజకవర్గంలో గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజల సౌకర్యార్థం నూతన పుష్కర ఘాట్ల మంజూరు,పాత పుష్కర ఘాట్ల మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. జగిత్యాల నియోజకవర్గం లోని బోర్నపల్లి,కమ్మునూరు గ్రామాలలోని పుష్కర ఘాట్ల మరమ్మతులు,అలాగే రంగసాగర్, మంగేల,చిద్రవేణిగుడెం, రేకుల పల్లి,చిన్న కొల్వాయిలో నూతన పుష్కర ఘాట్లను మంజూరు ఇప్పించగలరని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

# రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణకు స్పందన లేక... ఖాళీ కుర్చీలే దర్శనం...

**- ముస్తాబాద్ రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం...**

**- హాజరు తక్కువగా ఉండడంతో ఖాళీ కుర్చీలే దర్శనం...**

**- ఐదు రోజులపాటు నిర్వహించనున్న అవగాహన...**

సూర్య, ముస్తాబాద్



ముస్తాబాద్ మండలం లోని రైతు వేదికలో వార్డు సభ్యుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో స్పందన లభించడం లేదు. కార్యక్రమం ప్రారంభమైనప్పటికీ పలువురు వార్డు సభ్యులు హాజరుకాకపోవడంతో రైతు వేదికలో ఖాళీ కుర్చీలే ఎక్కువగా కనిపించాయి. మండలంలోని 11 గ్రామాల, 11 గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రెండు సెషన్లుగా ఐదు రోజులపాటు నిర్వహించేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. ప్రతి రోజు రెండు సెషన్లలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులకు గ్రామాభివృద్ధి, పంచాయతీ పరిపాలన, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై అవగాహన కలిపిస్తూ ఉండగా, మొదటి రోజు నుంచే హాజరు తక్కువగా ఉండడంతో కార్యక్రమం నిరుత్సాహకరంగా సాగుతుంది. వార్డు సభ్యులు పెద్దగా పాల్గొనకపోవడంతో అధికారులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి కీలకమైన శిక్షణ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు హాజరై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# 11/6 కెనాల్ నిర్మాణం కోసం రూ.3కోట్ల19 మంజూరుకు ప్రభుత్వం హామి

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**- ఉపముఖ్యమంత్రిని కలిసిన పెద్ద లింగాపూర్ రైతులు, నాయకులు**

సూర్య, ఇల్లంతకుంట



కాళేశ్వరం 11వ ప్యాకేజీలో భాగంగా ఎల్ఎం-6 కెనాల్ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో రైతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కలసి వారి సమస్యలను వివరించారు. కెనాల్ నిర్మాణం కోసం సుమారుగా రూ. 3 కోట్ల 19 లక్షలు ఖర్చు అవుతుందని, వెంటనే నిధులను మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే, రైతులు తెలిపారు. నిధులు మంజూరు చేసి, త్వరలోనే పనులు చేపట్టుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,పాశం రాజేందర్ రెడ్డి, పసువుల వెంకన్న, కేతిరెడ్డి నవీన్ రెడ్డి, కేతిరెడ్డి వెంకట్రెడ్డి, రైతులు అమ్ములు అశోక్, మధుతో పాటుగా 20 మంది రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పౌచు,హాల్ టికెట్ కవరు అందచేత

సూర్య, బోయినపల్లి

మండలంలో పదవ తరగతి పరీక్ష లు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ యందు పనిచేస్తున్న ఒడ్నాల జగన్మోహన్, ఒడ్నాలఉదయ్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,పౌచు,హాల్ టికెట్ కవరు,పెన్నులు, పెన్సిల్స్, స్కేలు మొదలైన వాటిని విద్యార్థులకు మనం మండల విద్యాధికారి చేతుల మీదుగ మోడల్ స్కూల్లో అందించడం జరిగినది. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్ లో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నింపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కె. బాపయ్య మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకొని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే



జీవితంలో మంచి స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఉప సర్పంచ్ టి. రమేష్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ప్రోత్సహించాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని అధిగమించేందుకు కొన్ని ముఖ్యమైన సూచనలు అందించారు. సమయపాలనతో చదవడం, పునశ్చరణకు ఎక్కువ సమయం కేటాయించడం, భయాన్ని దూరం చేసి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవాలని కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. అలాగే పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అతిథులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు(మండల విద్యాధికారి) ఏ.నరేంద్ర చారి,ఉప సర్పంచ్ టి. రమేష్ రావు, పాఠశాల విద్యా కమిటీ చైర్‌పర్సన్ ఎస్. భాగ్యలక్ష్మి, , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగంతో ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

**- సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సర్పంచ్ రేండ్ల శారద-కుమారస్వామి అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలవచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. అనంతరం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు భయాన్ని పక్కన పెట్టి ధైర్యంగా పరీక్షలు రాయాలని, శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి కలవచర్ల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ గా కాటిపెల్లి గంగారెడ్డి నియామకం.

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.**

**సూర్య జగిత్యాల :**

జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ గా కాటి పెల్లి గంగారెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన నియామకమైన గంగారెడ్డి కి ఎమ్మెల్యే, ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్యలు నూతన చైర్మన్ కు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్, శేఖర్ రెడ్డి,బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి ,సొల్లు సురేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3 ప్రాజెక్ట్ ను తనిఖీ చేసిన సిసివో బృందం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ రామగుండం 2 వ ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఎక్స్టెన్షన్ ను కోల్ కంట్రోలర్స్ ఆర్గనైజేషన్, ఒఎస్ డి ఎ.కృష్ణ మోహన్ రావు తనిఖీ చేశారు. వీరికి ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎస్ఒటు జీఎం మాలోత్ రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్ లు స్వాగతించి శాలువాతో సన్మానించి, మొక్కను బహుకరించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఎక్స్టెన్షన్ మొదటి దశ మూసివేత కోసం తీసుకున్న చర్యలు, అయిన వ్యయం ఇస్క్రో అకౌంట్ నుంచి క్లైమ్ చేసుకోవడానికి తనిఖీ చేశారు. వీరి వెంట ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ఎస్ఓఎం భరత్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ కె.లక్ష్మణ్ రావు , అడిషనల్ మేనేజర్ వి. తిరుపతి, ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ జి. వేణు కుమార్, ఫారెస్ట్ డిజిఎం బి. కర్ణ, సీనియర్ సర్వే ఆఫీసర్ జె. వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభ లో రామగిరి సర్పంచ్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజాపాలన సభ రంగాపూర్ గ్రామంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్రజాపాలన సభ జరిగింది. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక(99 రోజులు) కార్యక్రమంలో సర్పంచ్ లు పల్లె ప్రతిమ- పివిరావు(రత్నాపూర్), కొండవేన దివ్య- సుధాకర్(నాగేపల్లి), రేండ్ల శారద- కుమారస్వామి (కల్వచర్ల), కొండ మంజుల- శ్రీనివాస్(చందనాపూర్), మంథని చంటి (బేగంపేట), ఇల్లందుల సంజీవ్(ఆదివారం పేట), చిందం మహేష (పన్నూరు) , సుంకరి మహేందర్(ముస్త్యాల), వనం రామ్ చందర్ రావు (లద్నాపూర్), పుల్లెల భాగ్యలక్ష్మి-కొమురయ్య(రాజాపూర్), వీరగోని రమా దేవి - శ్రీనివాస్(లొంకకేసారం),రొడ్డ మౌనిక- కుమార్(నవాబుపేట), ముస్కుల నరేందర్ రెడ్డి(సుందిళ్ల), తాండ్ర యమున- శ్రీనివాస్(జల్లారం), కన్నూరి రవీందర్(బుధవారం పేట) పాల్గొన్నారని ఎంపీవో మూల సమ్మిరెడ్డి తెలిపారు. వీరందరికి మెమోంటో అందచేశారు.

## పాఠశాలలో వంటగదిని ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక తెలంగాణలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల ప్రణాళిక బాగంగా బుధవారం ఎండపల్లి మండలంలోని గుల్లకోట మండల పరిషత్ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధి హామీ లో భాగంగా నిర్మించిన 10 లక్షల రూపాయల వంటగదిని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించుకోవాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. ఇటీవల పాఠశాలకు నూతనంగా స్కౌట్ సైడ్ గైడ్స్ ద్వారా యూనిఫామ్ లు మంజూరయ్యాయి. స్కౌట్స్ గైడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీరు హాజరయ్యారు. కమాన్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ 16 మంది స్కౌట్స్ మరియు 16 మంది గైడ్స్ లకు యూనిఫామ్స్ పంపిణీ ఎస్సై కొట్టే ప్రసాద్, ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి సేవాభావం ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు ఎదుటివారికి సహాయం చేయడం ప్రథమ చికిత్స మరియు నైతిక విలువలు పెంపొందించుటకు ఈ స్కౌట్ సైడ్ గైడ్స్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సమావేశాన్ని ద్వేషిస్తూ తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఐ. విజయ్ కుమార్ మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ యొక్క ప్రాముఖ్యత మరియు స్లోగన్ "ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండు ". బి ప్రిపేర్డ్" అనే నినాదంతో పనిచేస్తుందని, ఈ సంస్థలో ప్రతి ఒక్క విద్యార్థి సమాజసేవలో తమ వంతు పాత్ర పోషిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని సభను ఉద్దేశించి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శంకర్, గసిగంటి రమేష్, సతీష్, భరత్, రాజనర్సు, రేణుక, రజని వందన, స్రవంతి, మీనా, శ్రీనివాస్, ఈశ్వర్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు.

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని రంగపేట మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు తల్లి అనసూర్య దేవి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం సారంగాపూర్ మండల బి ఆర్ ఎస్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగు కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్,మాజీ సర్పంచ్ బైరి మల్లేష్ యాదవ్,మ్యకల జలంధర్, ఓడ్నాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంకు స్పందన...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలం లోని రాగినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం ను సర్పంచ్ సోమ కుమార్ తో పాటు పాలక వర్గం, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్ ల కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆరు విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధి నిపుణులు, పిల్లల వైద్యులు, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు, దంత వైద్యులు, కంటి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. ఈ మెగా వైద్య శిబిరం కు స్పందన లభించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన లో ప్రగతి ప్రణాళిక లో గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. శ్రావణ్, అన్ని విభాగాల డాక్టర్లు, బట్టు విజయ్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఉన్నారు




## గ్రామాల్లో పంప్ ఆపరేటర్ లే కీలకం...వారి సేవలు అమోఘం

**- ఘనంగా ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంపు ఆపరేటర్లను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ పంప్ ఆపరేటర్ డే సందర్భంగా గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ కండే సంజీవ్, కొండ.శంకర్ లను సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్ లు సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "గ్రామ ప్రజలకు తాగునీరు నిరంతరం అందేలా కష్టపడుతున్న పంప్ ఆపరేటర్ల సేవలు ఎంతో గొప్పదన్నారు. వారి శ్రమ వల్లే గ్రామంలో నీటి సరఫరా సక్రమంగా కొనసాగుతోంది. ఇలాంటి సేవాభావం కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి సేవ చేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మెహరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్.

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ ఖాన్ తనయుడు, ముస్లిం మైనార్టీ నాయకులు మేహరాజ్ ఖాన్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పూర్తిగా ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కమాన్ పూర్, గుండారం, రొంపి కుంట, మస్జిద్ లో రంజాన్ రోజా ఉన్నవారికి పూర్తి నెల, ఇఫ్తార్ కొరకు పండ్లు ఫలాలు అందజేశారు. అలాగే గుండారం ముస్లిం యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మజీద్ లో ఇఫ్తార్ భోజనం ఏర్పాటు చేశారు. దీనికిగాను మంథని తహసీల్దార్ ఆరిపోద్దిన్ తమ వంతుగా సహాయం చేశారు. ఈ సందర్భంగా గుండారం మస్జిద్ యువకులు మెహరాజ్ ఖాన్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మతీన్ ఖాన్ , షేర్ ఖాన్, జలీల్, సయ్యద్ కలీం,చోటు, జాకీర్ గౌస్, షకీల్, ఎండి సద్దాం, షోయబ్, ముజాహిద్, అబ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయానికి కొత్త శోభ

**- రంగులు వేయిస్తున్న దాత కొంజర్ల వెంకటయ్య.**

**- పంచాయతీ ఆధ్వర్యంలో చలువ పందిళ్ళు ఏర్పాటు**

**సూర్య జూలపల్లి**

గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రబిందువైన పోచమ్మ తల్లి ఆలయానికి కొత్త అందాలు అద్దే కార్యక్రమం కొనసాగుతోంది. ఆలయ నిర్మాణ దాత, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేయించే పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఆలయ గోడలు పరిసరాలను శు భ్రపరచి ఆకర్షణీయంగా కనిపించేలా పసుపు రంగుతో అలంకరించే పనులు జరుగుతున్నాయి.